తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# అందరి ఆమోదంతో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం



సూళ్లూరుపేట, జులై 11 ప్రభాతవార్త: సూళ్లూరుపేట పట్టణ నడిబొడ్డులో ఉన్న రైల్వే గేటు వద్ద అండర్ రైల్వేబ్రిడ్జి నిర్మాణం అందరి ఆమోదంతోనే చేయడం జరుగుతుందని దక్షిణ రైల్వే అధికారులు తెలిపారు. శుక్రవారం స్థానిక రైల్వే గెస్ట్‌హౌస్‌లో రైల్వే ఇంజినీరింగ్ అధికారులు పట్టణంలోని ప్రముఖులు, అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఈ బ్రిడ్జి నిర్మాణంలో జాప్యం జరుగుతూ వస్తోందన్నారు. పట్టణ ప్రజలు సహకరిస్తే ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా అండర్ బ్రిడ్జి నిర్మాణం చేయడం జరుగుతుందని అధికారులు వివరించారు. ప్రస్తుతం ఉన్న గేటు స్థానంలో అండర్ బ్రిడ్జి నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని, ఇందుకు సంబంధించి ప్రజల భాగస్వామ్యంతో పాటు అధికారులు చొరవ తీసుకుంటే నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. గతంలో అండర్‌బ్రిడ్జి నిర్మించేందుకు సిద్ధంగా ఉంచిన సిమెంటు అచ్చులను తొలగించకుండానే, వాటినే తిరిగి ఉపయోగించే విధంగా చర్యలు చేపడతామన్నారు. బ్రిడ్జి వెడల్పు, పొడవులను తగ్గించి అందరికీ ఆమోదకరంగానే నిర్మాణం జరిగే విధంగా ప్లాన్ సిద్ధం చేశామని తెలిపారు. కాగా, ఈ విషయమై స్థానికంగా ఉన్న కచ్చేరి వీధిలోని కొంతమంది వ్యాపార సంస్థల వారు, గృహాల వారు గతంలో అభ్యంతరాలు తెలిపి కోర్టుకు వెళ్లి ఉన్నారు. ఈ విషయంలో వారు సహకరిస్తే వారికి కూడా న్యాయం చేసే విధంగా అండర్ బ్రిడ్జి నిర్మాణం చేస్తామని రైల్వే అధికారులు హామీ ఇచ్చారు. ప్రస్తుతానికి ఈ సమావేశానికి దక్షిణ రైల్వే డిఆర్ఎం హాజరు కావాల్సి ఉందని, తర్వాత సమావేశానికి డిఆర్ఎంతో పాటు ఆర్డీఓ, స్థానిక ఎమ్మెల్యేని భాగస్వాములుగా చేసి పట్టణ ప్రజలు అభిప్రాయాలు తెలుసుకుని నిర్మాణం చేపడతామని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా షార్ రిటైర్డ్ ఉద్యోగులు, సిఐటియు, సిపిఎం నాయకులు కలిసి అండర్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో త్వరితగతిన స్పందించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని వినతిపత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో రైల్వే డివిజనల్ ఇంజినీర్ వికాస్ యాదవ్, ఎడిఎం మోహక్, చెన్నై ఎడిఎం మురారి కుమార్, స్థానిక తహశీల్దార్ గోపీనాథరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, అలవల శ్రీనివాసులు, లక్ష్మయ్య, సాంబ శివయ్య, సుబ్రహ్మణ్యం, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 15.71 లక్షల ఓటర్లు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెల్లడి**



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్

చిత్తూరు, జులై 11 ప్రభాతవార్త: జిల్లాలో జులై 1వ తేదీ నాటికి 15,71,402 మంది ఓటర్లు వున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శుక్రవారం కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో డిఆర్ఓ కె.మోహన్‌కుమార్ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ పారదర్శక ఓటర్ల జాబితా తయారీలో భాగంగా మృతి చెందిన వారి పేర్లను తొలగించే ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు. ఎలక్షన్ సెల్ అధికారులు సమన్వయం చేసుకుని ప్రతి నియోజకవర్గంలో సచివాలయాల వారీగా మృతి చెందిన వారిని ఓటర్ల జాబితా నుండి తొలగించే ప్రక్రియ ప్రారంభించడం జరిగిందన్నారు. అలాగే ప్రతి 3 నెలలకు ఒకసారి ఓటర్ల జాబితా తయారు చేసి రాజకీయ పార్టీల నాయకులకు అందజే యడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో రాజకీయ పార్టీల సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతుందన్నారు. రివిజన్ 3 కింద ఏప్రిల్ 2025 నుండి జూన్ 2025 వరకు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మృతి చెందిన వారి సంఖ్య 874 మందిని ఓటర్ల జాబితా నుండి తొలగించడం జరిగిందన్నారు. అలాగే షిఫ్ట్ ఓటర్లుగా 833 మందిని, రిపీటెడ్ ఓటర్లుగా 542 మందిని గుర్తించడం జరిగిందన్నారు. అలాగే ఫారం-6, 8కింద 3,049 మంది ఓటర్లకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో 10,615 మంది ఓటర్లకు ఎపిక్ కార్డులు పోస్టల్ ద్వారా ఓటర్లకి అందజేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే బిఎల్ఓలకు ప్రాపర్‌గా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటర్ల జాబితా తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్ మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లను ప్రజలకు అందు బాటులో వుండేలా ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కొత్తగా ఓటర్లుగా నమోదైన వారికి కార్డులు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. బిజెపి నాయకులు అట్లూరి శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక నియోజకవర్గం నుండి మరొక నియోజకవర్గానికి ఓటర్ల జాబితాలో పేర్లను మార్పుకు సంబంధించిన అంశాలను పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో ఉదయ్‌కుమార్ (వైకాపా), బాలసుబ్రమణ్యం (ఆమ్ ఆద్మీ పార్టీ), పరదేశి(కాంగ్రెస్), ఎలక్షన్ సెల్ సూపరిటెండెంట్ వాసుదేవన్ తదితరులు పాల్గొన్నారు.

# భూములిచ్చిన రైతులకు సిఎం బంపర్ ఆఫర్

**-13కోట్ల పాత బకాయిలకు వడ్డీతో సహా 25కోట్ల చెల్లింపు -ఎయిర్‌పోర్టుకు భూములిచ్చిన రైతులకు పరిహారం పంపిణీ**



రైతులకు పరిహారంను చెక్కు రూపంలో అందిస్తున్న దృశ్యం

కుప్పం, జూలై 11 ప్రభాతవార్త : కుప్పం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు ఇదివరకే భూములిచ్చిన రైతులకు సిఎం చంద్రబాబునాయుడు రైతులు ఊహిం చని రీతిలో బంపర్ ఆఫర్ ఇచ్చారు. రైతులకు చెల్లించాల్సి న 13 కోట్ల బకాయిలకు సంబంధించి వడ్డీ,చక్రవడ్డీ కలిపి ఏకంగా 25 కోట్ల చెల్లింపుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేయడంతో రైతులకు ప్రస్తుతం పరిహారం పంపిణీ చేపడుతున్నారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) కార్యాలయంలో ఎయిర్‌పోర్టుకు భూములిచ్చినరైతులకు ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, తదితరులు రైతులకు పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. కాగా 2018-19 ప్రాంతంలో రామకుప్పం మండలం కిలాక్‌పోడు, విజలాపురం, శాంతిపురం మండలం అమ్మవారిపేట ప్రాంతాల్లో విమానాశ్రయం నిర్మాణానికి గాను దాదాపు 500 ఎకరాల భూములు సేకరించారు. అప్పట్లోనే రైతులకు దాదాపు 100కోట్ల రూపాయల మేర పరిహారం చెల్లించారు. మరికొందరు రైతులకు పరిహారం చెల్లించాల్సి ఉండేది. తదనంతరం 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలో రావడంతో ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులను రద్దు చేసింది. మరలా 2024లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడంతో మరలా కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంకు అడుగులు పడ్డాయి. ప్రస్తుతం కుప్పంలో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సుమారు 1400 ఎకరాల మేర భూముల కోసం సర్వే దాదాపు పూర్తయింది. త్వరలోనే ప్రభుత్వం భూములకు సంబంధించి అవార్డ్ (పరిహారం)పాస్ చేయనుంది. ఈ నేపథ్యంలో గతంలో భూములు ఇచ్చిన రైతులు ఇటీవలే సిఎం చంద్రబాబునాయుడును కలిసి తమకు మెరుగైన పరిహారం ఇవ్వాలని కోరగా సిఎం చంద్రబాబుసానుకూలంగా స్పందించి 13కోట్ల బకాయిలకు 25 కోట్ల పరిహారం మంజూరు చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమాల్లో కడ సభ్యులు బిఆర్ సురేష్‌బాబు, రాజ్‌కుమార్, సుగుణమ్మ, సతీష్, రఘు, రామచంద్ర,కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులురాజు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రంలో...పాడు పనులు!

**ప్రభాతవార్త-తిరుపతి:**

ఆధ్యాత్మికనగరం తిరుపతి రోజురోజుకూ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిపోయింది. ఇక్కడ కొందరు తమ వ్యాపారాలు చేసుకోవడానికి వీలుగా వేశ్యావృత్తిని నడుపుకుంటున్నారనే విషయాలు గుప్పుమనడంతో తరచూ తిరుపతి పోలీసులు దాడులు చేసి పలువురు విటులను, నిందితులను పట్టుకుంటున్నారు. ఈ దాడుల్లో నిందితులపై కేసులు నమోదు చేస్తున్నారు. తాజాగా గురువారం ఉదయం తిరుపతి నగరంలో కొత్తపల్లిప్రాంతంలో రంజిత్‌డాబా ఎదురుగా ఓ ఇంట్లో వేశ్యావృత్తినిర్వహిస్తున్నారనే సమాచారంపై అలిపిరి పోలీసులు దాడులు చేశారు. ఈ తనిఖీల్లో కర్నాటకకు చెందిన ఇద్దరు నిందితులు, నలుగురు మహిళలు పట్టుబడటం కొసమెరుపు. వారినుండి 3వేల రూపాయలు నగదు, మొబైల్‌ఫోన్‌లు స్వాధీనం చేసున్నారు. ఇలాగే తరచూ పలుకాలనీల్లో ఇళ్ళను అద్దెకు తీసుకుని వేశ్యావృత్తి నిర్వహిస్తున్నారని పోలీసులు కేసులు నమోదు చేసిన సంఘటనలు ఉన్నాయి. బయటిప్రాంతాలనుండి ఇక్కడకు వచ్చి పనులు చేసుకుంటున్నామనే సాకుతో ఇళ్ళను అద్దెకు తీసుకుని వేశ్యావృత్తి నిర్వహిస్తూ బాధిత మహిళలతో ఈ పాడు పనిచేయిస్తున్నారు. యాత్రికులకు వసతి కల్పించే హోటళ్ళు గదులు, స్టార్ హోటళ్ళు, చివరకు లాడ్జీలు కూడా పాడు పనులకు ఉపయోగపడతున్నాయనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా హోటళ్ళు మారినా పట్టించుకునే వారే లేరనేది గుప్పుమంటోంది. కొంతకాలం క్రిందట వరకు తిరుపతి నగరం శివార్లలోని ఇళ్ళను అద్దెకు తీసుకుని ఇలాంటి వేశ్యావృత్తి నడిపేవారనేది ఆరోపణలు. ఇప్పుడు మారిన ట్రెండ్‌కు అనుగుణంగా నగరంలోని చాలా వరకు స్టార్ హోటళ్ళు, పేరున్న లాడ్జీలు వేశ్యావృత్తికి కేంద్రాలుగా మారిపోయానేది హాట్‌టాఫిక్‌గా మారింది. తిరుపతి నగరంలోనే ఉన్న హోటళ్ళు,లాడ్జీలుగాక పరిసరాల్లోని, శివార్లలో ఉన్న లాడ్జీలు ఇలా వేశ్యావృత్తి యధేచ్ఛగా సాగుతోందనే విమర్శలు. ఎక్కడా ఎవరికీ అనూమానం రాకుండా కుటుంబంలాగా కొందరు బయటి ప్రాంతాల నుండి ఇక్కడకు రావడం, లాడ్జీల్లో గదులు తీసుకుని బయటి నుండి మహిళలను తీసుకువచ్చి గుట్టుగా ఈ వృత్తి చేసుకుంటున్నారనేది బహిరంగ వ్యాఖ్యలు. ఒకప్పుడు నగరపరిసరాల్లోనే పలు కాలనీల్లో నివాసగృహాలే ఈ వృత్తికి నిలయాలుగా

## స్టార్ హోటళ్ళు,పేరున్న లాడ్జీలు స్థావరాలు



మారాయి. ఆ తరువాత ఇప్పుడు కొన్ని హోమ్‌స్టేల పేరుతో వెలసిన భవనాలు కూడా ఏకంగా ఈ వృత్తిని నడుపుకుంటున్నట్లు ఇప్పటికే నగరంలోని అలిపిరి, ఈస్టు, తిరుచానూరు పోలీసులు దాడుల్లో పట్టుబడిన వ్యక్తులు, నమోదైన కేసులు వెలుగుచూశాయి. నగరంలో యాత్రికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇరవై వరకు స్టార్ హోటళ్ళు, వందవరకు పేరున్న మోస్తరు హోటళ్ళు, ఆ తరువాత హైక్లాస్ లాడ్జీలు, మోస్తరు సౌకర్యాలు ఉన్న లాడ్జీలు ఐదువందల వరకు ఉన్నాయి. ఆర్టీసి బస్టాండ్‌కు పరిసరాల్లోని హోటళ్ళు, రైల్వేస్టేషన్‌కు పరిసరాల్లోని లాడ్జీలు ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్నాయనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. వీటన్నిటిపై తనిఖీలు చేసి పర్యవేక్షణ చేయాల్సిన పోలీసు విభాగం ప్రేక్షకపాత్ర వహిస్తుందనేది విమర్శలు. తిరుపతి యాత్రాస్థలం కావడంతో ఇక్కడకు వస్తున్న భక్తుల ముసుగులో బయటి ప్రాంతాల నుండి కొందరు వ్యక్తులు ఇలా రావడం, ఇక్కడ గదులు అద్దెకు తీసుకుని తమకు నచ్చినట్లు మహిళలను పిలిపించుకుని ఎంజాయ్ చేసి వెళుతున్నారనేది బలమైన ఆరోపణలు. అయితే ఇప్పటికే ఆర్టీసి బస్టాండు పరిసరాల్లో పడుపువృత్తికోసం పలువురు మహిళలు ఇదే వృత్తిని సాగిస్తున్నారనే విషయం వినిపిస్తోంది.వారిపై కఠినంగా వ్యవహరించే పోలీసుయంత్రాంగం స్టార్‌హోటళ్ళు, హోమ్‌స్టేలపై నిఘా ఉంచడంలేదనేది ఆరోపణలు. పుణ్యక్షేత్ర పవిత్రతను,ప్రశాంతతను కాపాడటంలో ఇకనైనా చర్యలు తీసుకుంటారనేది నగరజనం కోరుతున్నారు.

# ఆలయ భూముల పరిరక్షణకు చర్యలు

**- జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్**



చిత్తూరు, జులై 11 ప్రభాతవార్త: జిల్లాలోని దేవాదాయ శాఖ భూములను పరిరక్షించ డానికి పక్కాగా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ అధికారులను ఆదేశించారు. డిఆర్ఓ ఛాంబర్‌లో శుక్రవారం దేవాలయ భూముల పరిరక్షణపై జిల్లా స్థాయి భూసంరక్షణ కమిటీ సభ్యులతో జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 17,540 ఎకరాల దేవాలయ భూములువున్నాయని, ఈ భూములన్నింటినీ తప్పనిసరిగా సంరక్షించాలన్నారు. ఎక్కడైనా భూములు ఆక్రమణలకు గురై వుంటే వెంటనే గుర్తించి వాటిని తొలగించాలని ఆదేశించారు. జిల్లాలో ఆమ్రణలు గుర్తించిన 1,343.17 ఎకరాల భూముల్లో వున్న ఆక్రమణలను తొలగించాలని, దీనిపై ఏదేని కోర్టుల్లో కేసులు వున్నా వాటికి వెంటనే స్టే వెకేషన్‌కు కౌంటర్ దాఖలు చేయాలని దేవాలయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మొత్తంగా వున్న 9,761 ఎకరాలకు గత సెప్టెంబర్‌లో నిర్వహించిన సమావేశం నాటికి 4,866 ఎకరాల భూములు వన్‌బి, అడంగల్ నందు దేవాలయ పేర్లు నమోదు కావడం జరిగిందన్నారు. ప్రస్తుతం 5,500 ఎకరాలకు సంబంధించి వన్‌బిలో పేర్లు నమోదు కావడం జరిగిందన్నారు. ఇంకను దాదాపు 2,200 ఎకరాలకు పైబడిన భూములను వెంటనే వన్‌బి అడంగల్ నందు సంబంధిత దేవాలయ పేర్లు నమోదు చేసేందుకు చర్యలఉ తీసుకోవాలని తహసిల్దార్లను డిఆర్ఓ ఆదేశించారు. అలాగే ఆలయాల భూముల పరిరక్షణకు కలెక్టర్ అధ్యక్షతన మొదటి సమావేశం నిర్వహించనున్నామన్నారు. ఈ సమావేశంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ చిట్టెమ్మ, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బయో ఇథనాల్ ప్లాంటు ఏర్పాటుకు...

# ప్రజాభిప్రాయ సేకరణ



విజయపురం, జూలై 11 ప్రభాతవార్త: బయో ఇథనాల్ ప్లాంటు ఏర్పాటుకు శుక్రవారం మండలంలోని బూచివానత్తం పంచాయతీ ఆమగుంటలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. పన్నూరు రెవెన్యూ పరిధిలో సర్వేనెం. 47/1,2, 3,4,5లో గ్రీన్ ఎనర్జీ ఏకో ఇథనాల్‌ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారు 300కేఎల్‌డీ గ్రెయిన్ బేసేడ్ డిస్టలరీయూనిట్, 9 ఎండబ్లు కో జనరల్‌యూనిట్ ఏర్పాటు కోసం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణను చిత్తూరు జాయింట్ కలెక్టర్ విద్యాధరి సమక్షంలో నిర్వహించారు. ప్లాంటు రూ.300 కోట్లు ప్రాజెక్టుతో 200 మంది మ్యాన్ పవర్‌తో ఏర్పాటు చేయడానికి ముందస్తు అనుమతిగా ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర పర్యావరణ అనుమతుల కోసం ప్రజా అభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నామని కంపెనీ వర్గాలు తెలిపారు. కంపెనీకి చుట్టు పక్కలగ్రామాలు ఆవంగుంట, తెల్లగుంట, చెంగమనాయుడు కండ్రిగ, బూచివానత్తం, పన్నూరు, గొల్లకండ్రిగ గ్రామాల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు.

**కంపెనీతో ఉపాధి వస్తుంది కానీ...**

కంపెనీతో చుట్టు పక్కల వారికి ఉపాధి వస్తుంది కానీ ప్లాంటు వలన కలుగు అనర్థాలు ముందుగానే మాకు విధి విధానాలు చెప్పాలని గ్రామస్తులు కోరారు. ప్లాంటుకు చుట్టు పక్కలసుమారు 440 హెక్టార్లలో వ్యవసాయంజరుగుతుందని, పన్నూరు చెరువు దగ్గరలో ఉందని, వ్యవసాయమే జీవనాధారంగా సాగు చేస్తున్నామని, మాకు చుట్టు పక్కల పర్యావరణం, తాగునీరు, సాగునీరు కలుషితమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాంటుకు నీరు ఎక్కడ నుంచి వస్తుంది, ప్లాంటు ద్వారా వ్యర్థాలు వస్తే ఎక్కడ వేస్తారు వంటి పూర్తి సమాచారం మాకు తెలిపి అవగాహన కల్పించిన తరువాత ప్లాంటు నెలకొల్పాలనిగ్రామస్తులు కోరారు. మండలంలో పరిశ్రమల కోసం కోసలనగరం ప్రాంతంలో భూములు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో రాజేంద్ర, మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, పర్యావరణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**-ఆక్రమణలు తొలగింపులో రెవెన్యూ, పోలీసు యంత్రాంగం విఫలం**

## కోట్లు ఖరీదు చేసే కాల్వపోరంబోకు...

# మఠం స్థలాలు దర్జాగా ఆక్రమణ



తిరుపతిరూరల్, జూలై 11 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ పోలీసు స్టేషన్‌కు ఎదురుగా కోట్ల రుపాయాలు ఖరీదు చేసే విలువైన కాల్వపోరంబోకు, మఠం భూమి స్థలాలు దర్జాగా ఆక్రమణకు గురయ్యాయి. ఈ ఆక్రమణ ఏ మారు మూలనో కాదు... పోలీసుస్టేషన్‌కు ఎదురుగా తిరుపతిరూరల్ తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే జరుగుతున్న విషయం తెల్సిందే. ఆక్రమణకు గురైన కాల్వపోరంకు, మఠం స్థలంలో యదేచ్ఛగా పక్కా ఇండ్లు నిర్మాణాలు చేస్తున్నా ఇటు రెవెన్యూ అధికారులు, మఠం అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదనే విమర్శలు వెలువేత్తున్నాయి. కబ్జాకోరులు ఆస్థలానికి టెంపరరీ వాల్ ఏర్పాటు చేసి,అంకణం రూ.1లక్షా 35వేల రుపాయాలకు విక్రయించి సోమ్ము చేసుకొంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ స్థలం ఆక్రమణకు సంబంధించి స్థానికులు పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్ళిన రెవెన్యూ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని, అవిలాలకు వెళ్ళే ప్రధాన రహదారి పక్కనే ఆక్రమణాలు జరుగుతున్నా రెవెన్యూ, మఠం అధికారులు పట్టించుకోలేదని, నడిబొడ్డున ఇంత పెద్దఎత్తున ఇక్రమణలు జరుగుతున్నా అధికారులు ఎందుకు ఉదాసీనత వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు. తిరుపతిరూరల్ మండలం లింగేశ్వర్‌నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 146లో 57సెంట్ల కాల్వపోరంబోకు స్థలం ఉంది. అలాగే సర్వేనెంబర్ 147/1లో 48సెంట్ల హథీరాంజీ మఠం భూములు ఉన్నాయి. హథీరాంజీభూమిలో పక్కాగా ఇండ్ల నిర్మాణాలు... కాల్వపోరంబోకు స్థలంలో రేఖుల షెడ్డుల నిర్మాణాలు యదేచ్ఛగా జరుగుతున్నాయి. కోట్ల రుయాలు ఖరీదు చేసే మఠం, కాల్వపోరంబోకు స్థలాలలో దర్జాగా ఆక్రమణలు నిర్మాణాలు జరుగుతున్నా రెవెన్యూ, మఠం అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల చేతులలో రెవెన్యూ, పోలీసులు చెక్కుబందీలుగా మారాని ఆరోపిస్తున్నారు. పారదర్శంకంగా, బాధ్యతయుతంగా విధులు నిర్వర్తించాల్సిన అధికారులు అధికార పార్టీకి తలొగ్గి కోట్లాది రుపాయాలు ఖరీదు చేసే భూములను అన్యాక్రాంతానికి సహకరిస్తున్నారనే ఆరోఫణలు వినిపిస్తున్నాయి.

**ఆక్రమ నిర్మాణాలు తొలగింపులోరెవెన్యూ,పోలీసు యంత్రాంగం విఫలం:**

తిరుపతిరూరల్ పోలీసుస్టేషన్‌కు ఎదురుగా మజ్జిగ కాల్వలో అక్రమ నిర్మాణాలు తొలగింపుకు రెవెన్యూ యంత్రాంగం పోలీసు యంత్రాంగంతో కలిసి సంయుక్తంగా ఆక్రమణలకు తొలగింపుకు ప్రయత్నించి పూర్తిగా విఫలం చెందారు. కేవలం కాంపౌండ్ వాల్‌ను మాత్రమే తొలగించి వెనుతిరిగారు. ఆక్రమణ తొలగింపులో ఆర్డీఓ రామ్మోహాన్, తిరుపతిరూరల్ డియస్పీ ప్రసాద్, మఠం సూపరింటెండెంట్ కేశవులు తదితరులు తమ మందీమర్భాలంతో జెసిబి సాయం ఆక్రమ నిర్మాణాలు తొలగించాలనే యోచనతో వచ్చినప్పటికి ఎమి జరిగిందో తెలియదు గాని తొలగింపును అర్థాంతరంగా ఆపి, వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ తహశీల్దార్ రామాంజులనాయక్, మండల సర్వేయర్ హేమకుమార్, విఆర్వోలు, తిరుపతిరూరల్ సి.ఐ చిన్న గోవిందు, పోలీసులు పాల్గొన్నారు.

# స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ వైభవం!

**మూడేళ్ళు ప్రభుత్వం ఆర్థిక సహాయం : ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి**



స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలిస్తున్న ఎంఎల్ఏ

శ్రీకాళహస్తి,జూలై 11 ప్రభాతవార్త : దేవాదాయశాఖ పర్యవేక్షణలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం ఇంజనీరింగ్ కళాశాలకు పూర్వ వైభవం తీసుకురావటానికి ప్రభుత్వం ముందడుగు వేసిందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన ప్రశాతవార్తతో మాట్లాడుతూ తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానసపుత్రికగా మన్నన లందుకున్న స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల 2019 అప్పటి వైకాపా పాలనలో మూత వేసారన్నారు. అయితే ఈ కళాశాలను పునఃప్రారంభించుటకు,పూర్వ వైభవం తీసుకురావటానికి యువ నాయకుడు నారా లోకేష్ సహకారం శ్రీకాళహస్తి ప్రజలు మరువరానిదన్నారు. మూడేళ్ళ పాటు స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణకు ఆర్థిక వెన్నుదన్నుగా ప్రభుత్వం రూ.120 కోట్లు నిధులకు సాంకేతిక అనుమతి ఇచ్చిందన్నారు.

**విద్యాహబ్‌గా శ్రీకాళహస్తి:**

శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని విద్యాహబ్‌గా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. తన తండ్రి హయాంలో ప్రతిష్టాత్మక మైన ఐఐటి, ఐసర్ కేంద్ర విద్యాసంస్థలు వచ్చాయని వివరిస్తూ రాబోవు రోజుల్లో నాసా స్పేస్ యూనివర్శిటి ఏర్పాటు ప్రతిపాదన ఉందన్నారు. రేణిగుంటలో మెడికల్ కళాశాల ఏర్పాటు ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. యువ నాయకుడు విద్యాశాఖ మంత్రి శ్రీకాళహస్తిలో విద్యాసంస్థల ఏర్పాటుకు ఎంతో సహాకరిస్తున్నారని వివరించారు. విద్యాశాఖమంత్రి నారాలోకేష్ చొరవతో స్కిట్ కళాశాల పునఃప్రారంభానికి నోచుకోవటం శ్రీకాళహస్తి చరిత్రలో 'సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయం అన్నారు.'

మూత పడ్డ కళాశాల మళ్ళీ పునఃప్రారంభం అనేది చరిత్ర అన్నారు. రానున్న మూడు సంవత్సరాలలో ఒక్కొక్క ఏడాది రూ.40కోట్లు చొప్పున ప్రభుత్వం నిధులు ఇవ్వటానికి అనుమతించిందన్నారు. జేయన్‌టియు విలీనం చేసుకుంటూ దేవస్థానంకు లీజు చెల్లిస్తుందని సుధీర్‌రెడ్డి వివరించారు. ఈ ఆకాడమికి సంవత్సరమే అడ్మిషన్స్‌కు అనుమతించటం ఈ ప్రాంతాల పట్ల గుర్తింపుకు నిదర్శనం అన్నారు.

ఆగస్టు 4న మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమౌతాయని ప్రకటించారు. శాసనసభ్యుడు వెంకట సుధీర్‌రెడ్డి ఆలయ ఇఒ డి.బాపిరెడ్డితో కలసి స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను పరిశీలించారు.

# అంతరాష్ట్ర మట్టి దొంగలను ఆపేది ఎవరు!

**-మట్టి లారీలతో దుకాణదారులకు బేజారు**







లారీలో తరలిస్తున్న మట్టి

సత్యవేడు, జూలై 11 ప్రభాతవార్త: మండలంలో సరిగ్గా నాలుగు రోజుల విరామం అనంతరం మళ్లీ మట్టి మాఫియా తన కార్యక్రమాలను మొదలు పెట్టేసింది. అబ్బా లారీలు తాకిడి లేదండి...రోడ్లన్నీ ప్రశాంతంగా ఉందండి అని ప్రజలు మాట్లాడకునే మునుపే టిప్పర్ లారీలు తాకిడి మొదలైంది. కవర్‌పేట నుంచి ఖాళీ లారీలు రావడం కన్నవరం మార్గంలో అవి వెళ్లి మట్టిని నింపుకుని జనం మీదకు పరుగులు పెట్టి తమిళనాడుకు దూసుకుపోతున్నాయి. ఇన్‌చార్జి మంత్రి పర్యటన నేపథ్యం టీడీపీ పార్టీప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బాధ్యతల స్వీకరణ పరిచయం వేదిక కార్యక్రమాల నేపథ్యంలో మన్నుతరలింపు వ్యవహారాన్ని తాత్కాలికంగా ఆపేశారని సమాచారం. జనం సంతోషాన్ని కనీసం వారం లోపు కూడా నేతలు, అధికారులు వంచలేకపోయారు. జనం మీదకు పరుగులు పెడుతున్నాయి లారీలు. తాత్కాలిక బ్రేక్ ఇచ్చి ఎర్రమట్టి లూటీ చక చకా సాగుతోంది. రెవెన్యూ అధికారులు ఎక్కడ ఏ మేరకు గులక మన్ను క్వారీలకు అనుమతులు ఇచ్చారన్న విషయం ప్రశ్నార్థకంగా ఉంది. లారీలు రావడం జేసీబీలు పెట్టి మట్టి తవ్వకాలు జోరుగా సాగిస్తున్నారు. మైనింగ్ శాఖ అధికారులు సత్యవేడు వైపు రావడం లేదు. ఈ కారణంగా సెన్సు కూడాసరిగా చెల్లించడం లేదు మట్టి మాఫియా అంతా మామూళ్ళ మాఫియాగా మారిపోయింది. సత్యవేడు పట్టణ జనానికి తాత్కాలిక విరామం అనంతరం మళ్లీ దుమ్ము, ధూళి...ట్రాఫిక్ సమస్య జనం మీదకు లారీలు తప్పడం లేదు.

## చంద్రబాబు ఆధ్వర్యంలోనే సుపరిపాలన : ఎంపీ,ఎమ్మెల్యే



**చిత్తూరు, జులై 11 ప్రభాతవార్త:** సిఎం నారా చంద్ర బాబునాయుడు సారధ్యంలోనే ప్రజలకు సుపరిపాలన సాధ్యమవుతుందని ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు పేర్కొన్నారు. చిత్తూరు దుర్గానగర్ కాలనీ రోసీనగర్‌లో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్ళి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కరపత్రాలను ప్రజలకు అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, కమీషనర్ నరసింహప్రసాద్, కార్పొరేటర్ ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోమ్‌శాఖసహాయ మంత్రిని కలిసిన నాయకులు



**వెదురుకుప్పం, జులై 11 ప్రభాతవార్త :** కేంద్ర హోమ్‌శాఖసహాయ మంత్రి బండి సంజయ్‌ని కలిసిన వెదురుకుప్పం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి. తిరుపతికి విచ్చేసిన కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల కోశాధికారి సవిరెడ్డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేయాలి

**సదుం, జులై 11 ప్రభాతవార్త :** పాఠశాలలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని స్వచ్ఛ సర్వేక్షన్ ఏఎంఎస్‌టీం సభ్యుడు రాజేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తాడిగుంట పాలెం గ్రామపంచాయతీలో ఏఎంఎస్ టీం పర్యవేక్షిం చారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పారిశుద్యం ము రుగునీటి నిర్వహణ, తడి చెత్త, పొడి చెత్త సక్రమ నిర్వహణలపై చెత్త సంపద తయారీ కేంద్రాలను తనిఖీ చేశారు. అదేవిధంగా గ్రామాల్లోనే పలువురి ఇళ్లను పరిశీలించి, దొడ్ల వినియోగం గురించి విచారణ జరిపారు.ఎంపీడీవో హరిబాబు, ఎస్‌డబ్ల్యూఎం కన్సల్టెంట్స్ బాలసుందరం, పంచాయతీ కార్యదర్శులు జనార్ధన్, మోహన్ రోజా ఎస్‌బి ఎంఆర్‌సి సుబ్రహ్మణ్యం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## చెరుకువారిపల్లెలో ప్రపంచ జనాభా దినోత్సవం



**సదం, జులై 11 ప్రభాతవార్త:** చెరుకువారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో చెరకు వారి పల్లెలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది సదుం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చరణ్, డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ మహిళలు శారీరకంగా మానసికంగా స్థిరంగా (ఆరోగ్యంగా) ఉన్నప్పుడు మాత్రమే గర్భధారణ గురించి ఆలోచించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షణ సిబ్బంది నీలకంఠ, జానకి, శిఖామణి, ఆరోగ్య కార్యకర్తలు హేమలత, సరస్వతి, సతాజ, నాగరత్న, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ రషీద్, జానకి, శివాని దీప, మనీషా, ఆశా కార్యకర్తలు వనజ పాల్గొన్నారు.

## కుప్పం సమగ్రాభివృద్ధి సిఎం లక్ష్యం : మున్సిపల్



**కుప్పం, జులై 11 ప్రభాతవార్త:** కుప్పం ప్రాంత సమగ్రాభివృద్ధే సిఎం చంద్ర బాబునాయుడు లక్ష్యం అని మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ పేర్కొన్నారు. శు క్రవారం తంబిగానిపల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో లబ్ధి కలిగించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేష్‌కుమార్, మాజీ ఎంపిటిసి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు 15వేల మొక్కలు పంపిణీ



**కుప్పం, జులై 11ప్రభాతవార్త :** కుప్పం, గుడుపల్లె మండలాల్లో అటవీ శాఖ తరపున మొక్కలు నాటేం దుకు గాను ప్రభుత్వ పాఠశాలలకు మొక్కలు పంపిణీ చేసినట్లు కుప్పం రేంజర్ జయశంకర్ తెలిపారు. కుప్పం మండలంలో ఉన్న పాఠశాలలకు 11800, గుడుపల్లె మండల పాఠశాలలకు 4వేల మొక్కలు అందించడంతో వాటిని నాటేలా చర్యలు చేపట్టామన్నారు. కార్యక్రమాల్లో డిఆర్వో సమీర్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంగాపురంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం



**కుప్పంరూరల్, జులై 11 ప్రభాతవార్త:** మండలం లోని కెడిపల్లి పంచాయతీ గంగాపురం గ్రామం బూత్ నెం 188లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్ర మాన్ని నియోజకవర్గ మొదలియార్ యువత అధ్యక్షు డు ఇఆర్‌బి బాలాజీ అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కలుగుతున్న లబ్దిని వివరించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కెఎస్ఎస్ ఇన్‌చార్జ్‌లు నాగజ్యోతి, తులసి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యం



**శాంతిపురం, జులై 11 ప్రభాతవార్త :** పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమవుతుందని రాళ్లబూదుగూరు పిహెచ్‌సి వైద్యురాలు ఉషారాణి పేర్కొన్నారు. శుక్రవారం పిల్లిగానిపల్లి గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. దోమలు ప్రబలకుండా ఇళ్ల వద్ద నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి శివశంకర్ అధ ర్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. దోమల నివారణకు ఫాగింగ్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కుమారుడి శుభలేఖను అందజేసిన రాజుయాదవ్

**తిరుమల, జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** పెద్దకుమారుడి వివాహానికి రావాలని సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేశ్‌ను తిరుమల టిడిపి అధ్యక్షుడు రాజుయాదవ్ ఆహ్వానించారు. శుక్రవారం ఉండవల్లిలోని సిఎం నివాసంలో రాజుయాదవ్, బడి సుధాయాదవ్ ఇరువురూ మర్యాదపూర్వకంగా కలిసి శుభలేఖను అందజేశారు. 31న జరిగే వివాహానికి రావాలని సవినయంగా కోరారు

## దారిని ఆక్రమించారు...దారి కల్పించండి!



**రేణిగుంట జులై 11 ప్రభాతవార్త :** రేణిగుంట మండలం గుత్తివారి పల్లి ఎస్సీ కాలనీలో ఓ కుటుంబానికి చెందిన వ్యక్తులు స్మశానానికి వెళ్లే దారిని ఆక్రమించారని కాలనీ వాసులు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా గ్రామ కంఠమైన శవ సంస్కారానికి ఉపయోగించుకునే దారిని ఆక్రమించి స్మశానానికి వెళ్ళడానికి దారి లేకుండా చేశారని గ్రామస్తులు బాధను వ్యక్తం చేశారు. దారిక అడ్డంగా ఇల్లు కడితే స్మశానానికి ఎలా వెళ్లాలంటూ ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం ఈ విషయాన్ని ప్రశ్నించినందుకు చదువుకునే పిల్లలపై కేసులు పెట్టారని కన్నీటి పర్యంతమయ్యారు.ప్రభుత్వ స్థలాన్ని కొన్నామని ఆక్రమణదారులు అంటున్నారని ప్రభుత్వ స్థలాన్ని ఎలా కొంటారని సందేహం వ్యక్తం చేశారు. గడువులోగా ఆక్రమణను తొలగించకపోతే తామే దగ్గరుండి ఆక్రమణలను తొలగిస్తామని ప్రభాతవార్త ప్రతినిధికి తెలిపారు.

## శ్రీవారిసేవగ్రూప్ పర్యవేక్షకులకు ఐఐఎంతో శిక్షణ



**తిరుమల, జులై 11ప్రభాతవార్తప్రతినిధి:** అశేషసంఖ్య భక్తులకు ఇతోధిక సేవలందించడంలో కీలకపాత్ర వహి స్తున్న శ్రీవారిసేవకులకుఐఐఎం అహమ్మదా బాద్ బృందంచే పర్యవేక్షకులకు శిక్షణ ఇచ్చేందుకు కార్యా చరణ రూపొందిం చాలని టిటిడి ఈఓ జె.శ్యామ లరావు, అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి సూచించారు. త్వరలో ప్రారంభించనున్న ప్రొఫెషనల్ శ్రీవారి సేవ, ఎన్ఆర్ఐ సేవ, గ్రూప్ పర్యవేక్షకుల సేవల కార్యాచరణ పురోగతి గురించి శుక్రవారం సాయంత్రం ఇతర అధికారులతో కలసి ఈఓ,అదనపు ఈఓ సమీక్షించారు.

## వరసిద్ధుని సేవలో ప్రభుత్వవిప్ యనమల దివ్య



**కాణిపాకం, జులై 11 ప్రభాతవార్త:** తుని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యనమల దివ్య కుటుంబసమేతంగా శుక్రవారం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ చౌడేపల్లి దిశగా కృషి చేయాలి



**చౌడేపల్లి, జులై 11 ప్రభాతవార్త:** స్వచ్ఛ చౌడేపల్లి దిశగా కృషి చేయాలని చౌడేపల్లి మేజర్ పంచాయతీ కార్యదర్శి జాకీర్‌హుసేన్ అన్నారు. ఎంపిడిఓ లీలామాధవి ఆదేశాల మేరకు పట్టణంలో పారిశుద్ధ్య చర్యలను ఆయన పర్యవేక్షించారు. పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త, చెదారాన్ని పడేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు దిశా నిర్దేశ్యం చేసారు.

## వైష్ణవీదేవి ఆలయంలో విశేష పూజలు



**చౌడేపల్లి, జులై 11 ప్రభాతవార్త:** మండలంలోని పంచాయతీ కేంద్రం పుదిపట్లలోగల స్వయంభు వైష్ణవీదేవి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో దేవతా మూర్తులకు పంచామృతాభిషేకం, అలంకరణగావంచారు. చారాల సుధాకర్‌రెడ్డి, స్రవంతిలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయ నిర్మాణకర్త వినోద్‌కుమార్‌రెడ్డి పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## సుఖీభవ జాబితాను సరిచూసుకోండి

**చౌడేపల్లి, జులై 11 ప్రభాతవార్త :** అన్నదాత-సుఖీభవ మండల జాబితా సిద్ధంగా వుందని వ్యవయాధికారి మోహన్‌కుమార్ తెలిపారు. స్థానిక కార్యాలయం ఆయన మాట్లాడుతూ జాబితాను రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో వున్నాయనీ, రైతులు సరిచూసుకోవాలన్నారు. జాబితాలో పేరులేని అర్హులైన రైతులు రైతు సేవాకేంద్రాల్లో తగిన ధృవీకరణ పత్రాలందించి సహకరించాలని కోరారు.

## అపోలో నర్సింగ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చిత్తూరు, జులై 11 ప్రభాతవార్త:** చిత్తూరు అపోలో నర్సింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం మురకంబట్టు అపోలో నాలెడ్జి సెంటర్‌లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 2017, 2018, 2019 బ్యాచ్‌లకు చెందిన పూర్తి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళాశాల రోజుల జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్ భట్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ అత్యధిక నర్సింగ్ విద్యార్థులు డిప్లొమో, డిగ్రీలకే పరిమితం అవుతున్నారని విచారం వ్యక్తం చేశారు.కళాశాల ప్రిన్సిపల్ జయంతి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు నర్సింగ్ రంగంలో మంచి విజయాలు సాధించడం సంతోషంగా వుందని, పూర్వ విద్యార్థుల సహకారం కళాశాల అభివృద్ధికి కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో సిఓఓ నరేష్‌కుమార్‌రెడ్డి, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ ఇతిమల్ల రామయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జిన్‌టో మాథ్యూస్, ఫ్యాకల్టీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఫోటో సెషన్లు, గుర్తింపు కార్యక్రమాలతో సమ్మేళనం ఉత్సాహంగా ప్రారంభమై ముగిసింది.

## ది అపోలో యూనివర్సిటీలో వరల్డ్ పాపులేషన్ డే



**చిత్తూరు, జులై 11 ప్రభాతవార్త:** చిత్తూరు ది అపోలో యూనివర్సిటీలో వరల్డ్ పాపులేషన్ డే పురస్కరించుకుని శుక్రవారం ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2 ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జనాభా పెరుగుదల కారణంగా వనరులపై పడుతున్న ఒత్తిడి, కుటుంబ నియంత్రణ అవసరం వంటి అంశాలపై అవగాహన కల్పించడానికి పీపుల్ పవర్ అనే థీమ్‌పై వీధి నాటకం ప్రదర్శించారు. ఈ స్క్రిప్ట్ ప్లే ద్వారా విద్యార్థులు సమకాలీన సమస్యలను హృదయానికి హత్తుకునేలా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్ భట్ మాట్లాడుతూ జనాభా నియంత్రణపై యువత చైతన్యంతో స్పందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతురాజు, ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ హేమాద్రిరెడ్డి, ఆఫీసర్లు జాకీర్, గాయత్రి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి అందించిన గొప్ప వరం యోగా : ఎంపీ

**చిత్తూరు, జులై 11 ప్రభాతవార్త:** ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ అని ప్రతి వ్యక్తి జీవితంలో యోగా ఒక భాగం కావాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. పివికెఎన్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం 5వ రాష్ట్ర స్థాయి న్యాయమూర్తుల శిక్షణ తరగతులకు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాట్లాడుతూ యోగా ప్రజల నిత్య జీవితంలో ఒక భాగం కావాలని, ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి దైనందన జీవితంలో యోగా సాధన నిరంతర ప్రక్రియగా వుండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్రా కార్యక్రమాలను గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్క అధికారికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, తెలుగుదేశం నాయకులు, స్థానిక అధికారులు, పివికెఎన్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన రేట్లు పెంపు

**చిత్తూరు, జులై 11 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజన పథకం రేట్లను సత్వరం పెంచాలని రాష్ట్ర వైఎస్ఆర్‌టిఎ కోశాధికారి వి.రెడ్డిశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలకు 1 అక్టోబర్ 2022 నుండి కేంద్ర ప్రభుత్వం రూ.5.45 చెప్పున ఎండిఎం ధరలను నిర్ణయించడం జరిగిందన్నారు. అయితే దానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.0.43ను అదనంఆ కుకింగ్ కాస్ట్‌గా మంజూరు చేసి రూ.5.88గా నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం రూ.8.17 నిర్ణయిస్తే రాష్ట్రం అదనంగా రూ.0.40 కుకింగ్ కాస్ట్ మంజూరు చేస్తూ మొత్తం రూ.8.57గా నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఇప్పుడు ప్రైమరీ పాఠశాలలకు రూ.6.19, ఉన్నత పాఠశాలలకు రూ.9.26 చొప్పున కేంద్రం పెంచడం జరిగిందన్నారు. అలాగేభోజనతయారీకార్మికులకుకనీస వేతనం నెలకు రూ.5 వేలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## సికె బాబును కలిసిన కార్పెంటర్స్ అసోసియేషన్ నేతలు



**చిత్తూరు, జులై 11 ప్రభాతవార్త:** చిత్తూరులో నూత నంగా ఎన్నికైన విశ్వకర్మ కార్పెంటర్స్ అసోసియే షన్ నేతలు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం సీనియర్ నాయకులు సికె బాబు, ఆయన సతీమణి సికె లావణ్యబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పెంటర్స్ అసోసియేషన్ నాయ కులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను మాజీ ఎమ్మెల్యే సికె బాబు దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించడానికి చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సికె బాబు వారితో మాట్లాడుతూ కార్పెంటర్స్ అసోసియేషన్ సభ్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బాలల సంరక్షణ రాస్ ప్రధాన ఉద్దేశం



**రేణిగుంట జులై 11 ప్రభాతవార్త :** బాలల సంరక్షణకు రాస్ (రాష్ట్రీయ సేవా సమితి) ప్రాధాన్యతనిస్తుందని రాస్ జనరల్ సెక్రెటరీ వెంకటరత్నం అన్నారు. రేణిగుంట మండలం ఆర్ మల్లవరం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రాస్ చైల్డ్ ఫండ్ ఆర్థిక సహాయంతో శుక్రవారం 40 గ్రామాల పేద పిల్లలను దత్తత తీసుకున్నారు. విద్య ఆరోగ్యం కుటుంబ జీవనోపాధి బాలల సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వెనుకబడ్డ విద్యార్థులు విద్యాపరంగా చదువులో ముందంజలో ఉండాలన్నది రాస్ ప్రధాన ఉద్దేశం అని వెంకటరత్నం అన్నారు. పిల్లల అభ్యాస సామర్థ్యాలు మెరుగుపడటం కోసం గ్రామాలలో సాయంత్రం పూట అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి ఉపాధ్యాయులను నియమించి వారి ద్వారా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, కమిటీ ఛైర్మన్ బొబ్బిలి రెడ్డి, టిడిపి జిల్లా రైతు నాయకులు మునిస్వామి నాయుడు, రేణిగుంట మండల టిడిపి మాజీ అధ్యక్షులు చిన్నారెడ్డి, సీతారామరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డి, రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు నియామకం



**శ్రీకాళహస్తిరూరల్, జులై 11 ప్రభాతవార్త:** రాష్ట్ర గిరిజన ఐక్యవేదిక ఉపాధ్యక్షుడుగా చందమామల కోటయ్య ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. శ్రీకాళహస్తికి చెందిన చందమా మల కోటయ్యకు అవకాశం లభించింది. శుక్రవారం విశాఖలో గౌరవాధ్యక్షుడు వివి వినాయక్ అధ్యక్షతన గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర కమిటిసమావేశంనిర్వహించారు. ఉపాధ్యక్షుడుగా చందమామల కోటయ్యను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు నియామక పత్రాన్ని అందించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## పుంగనూరు రోటరీ నూతన కార్యవర్గం



**పుంగనూరు రూరల్, జులై 11 ప్రభాతవార్త:** రోటరీ సెంట్రల్ పుంగనూరు కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడిగా నాన బాల గణేష్, కార్యదర్శిగా సిఎస్ రాజారెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రోటరీ డిస్టిక్ గవర్నర్ నామినీ హరిణి రవీంద్రనాథ్ పాల్గొంటున్నారు. కార్యక్రమానికి జిల్లా రోటరీ నాయకులు చైతన్య, హేమచంద్ర మాగం, రామ్మోహన్ రెడ్డి హాజరుకానున్నారు. డైరెక్టర్లుగా డాక్టర్ విజయ్ కుమారి, డా. ప్రభాకర్, శరన్ కుమార్, త్యాగరాజు, భాస్కర్, అనిల్, జాన్, నాగిరెడ్డి, సురేష్, హరిప్రసాద్ తదితరులు ప్రమాణం చేయనున్నారు.

## శ్రీ చౌడేశ్వరి దేవికి విశేష పూజలు



**పుంగనూరు, జులై 11 ప్రభాతవార్త :** చదళ్ళ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రతి శుక్రవారం అమ్మవారికి విశిష్ట అలంకరణ పూజలు నిర్వహించారు. శ్రీ సప్తమాతృక సమేతంగా వెలసిన అమ్మవారు భక్తులకు ప్రత్యేక దర్శనం ఇస్తున్నారు. ఈ ప్రత్యేక సందర్భంలో ఆలయానికి విచ్చేసే భక్తులందరికీ ఎన్.వి.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమాలను ఆలయ ట్రస్ట్ చైర్మన్ డా. ఎన్. వేణుగోపాల్ రెడ్డి సమన్వయంతో నిర్వహిస్తున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని ఆశీస్సులు పొందుతున్నారు.

## ఆర్టీసీ సంక్షేమమే ధ్యేయం : జేఎన్ఆర్ రెడ్డి



**పుంగనూరు రూరల్, జులై 11 ప్రభాతవార్త:** ఆర్టీసీ ఉద్యోగులకు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ సంక్షేమమే ధ్యేయమని యూనియన్ అధ్యక్షుడు జేఎన్ఆర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు జేఎన్ఆర్‌రెడ్డి యూనియన్ ఎర్ర జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జీవి రమణ, వర్కింగ్ అధ్యక్షుడు గంగాధర్, జిల్లా జాయింట్ కార్యదర్శి జి.ఎన్.రెడ్డి, గ్యారేజ్ సెక్రటరీ బావజాన్, యూనియన్ నాయకుడు అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## శ్రీ సుగుటూరు గంగమ్మకు పూజలు



**పుంగనూరు రూరల్, జులై 11 ప్రభాతవార్త :** పట్టణంలోని బెస్త వీధిలో గల శ్రీ సుగుటూరు గంగమ్మ ఆలయంలో ఆషాఢ మాస శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం రాహుకాల సమయంలో అమ్మవారికి దీపాలను నివేదించి, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## పండుగ వాతావరణంలె పేరెంట్ టీచర్ మీట్



**పూతలపట్టు, జులై 11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్ ఈ మీటింగ్ 2.0 కార్యక్రమం పండుగ వాతావరణంలా ప్రిన్సిపాల్ రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు ముఖ్య అతిథులు టిడిపి గుంటూరు మురళి డాక్టర్ ఎన్ కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరైయ్యారు. గుంటూరు మురళి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి లోకేష్ మంచి కార్యక్రమం పెట్టడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులను తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రతి ఒక్క ప్రతి ఒక విద్యార్థి, విద్యార్థిని క్రమం తప్పకుండా ప్రతిరోజు కాలేజీకి పంపాలని వారిలో క్రమశిక్షణ, నాగరికత నేర్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాపకులు జీవి సత్యనారాయణ గోవిందన్ శివకుమార్ సతీష్ కుమార్ శ్యామల తదుపరి పాల్గొన్నారు. చిట్టిపీరాల పంచాయితీలో ఉన్న బాలయోగి గురుకుల పాఠశాలకు ముఖ్యఅతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విక్రమ్ కుమార్‌రెడ్డి హాజరై విద్యా ప్రమాణాలను ఏ విధంగా పెంచాలో ప్రతి ఒక్క విద్యార్థికి విద్య ఎంత అవసరమో తెలియజేసారు. పి కొత్తకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ ఎంపీడీవో అబ్దుల్ పి.కొత్తకోట ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ జయచంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క అవకాశాన్ని పేద విద్యార్థులు అందిపుచ్చుకోవాలని తెలియజేసారు.

## ఎస్సీ బాలుర హాస్టల్ తనిఖీ





**పూతలపట్టు, జులై 11 ప్రభాతవార్త:** మండలంలో పి. కొత్తకోట సాంఘిక సంక్షేమ బాలురు వసతి గృహాన్ని గంగాధర నెల్లూరు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి వి. షకీలా శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అలాగే పిల్లలకు తయారు చేసిన అల్పాహారాన్ని రుచి చూసి నాణ్యతను పరిశీలించడం జరిగినది. అలాగే వసతి గృహ సంక్షేమ అధికారి ఎన్. జయ చంద్రరెడ్డి సిబ్బంది జ్ఞాన శేఖర్, ప్రసాద్, చిరంజీవిమ్మను ఉద్దేశించి హాస్టల్ పరిశుభ్రంగా ఉంచుకున్న విషయాన్ని గమనించి ఇదే విధంగా శుభ్రత పాటించాలని తెలిజేశారు. స్నానపు గదులు వంటగది స్టోర్ రూమ్ పిల్లలు నివసించే గదులు అన్నిటినీ పరిశీలించి సిబ్బందిని అభినందించారు.

## గజవాహనంపై ఊరేగిన కోదండరాముడు



**తవణంపల్లె, జులై 11 ప్రభాతవార్త:** మండలంలోని టి.పుత్తూరు గ్రామంలో వెలసిన శ్రీకోదండరాముల వారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీకోదండరాముడు సీతా లక్ష్మణ సమేతంగా గజవాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈకార్యక్రమానికి టి.పుత్తూరుకు చెందిన చింతగుంపల తుకారామనాయుడు కుటుంబీకులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఆలయంలో ఎ.కుమార స్వామిరెడ్డి ఉభయ దారులుగా తిరుమంజనం,రామకృష్ణాపురం అత్తిపట్ల రామనాయుడు పాలా భిషేకం నిర్వహించగా, టి.పుత్తూరుకు చెందిన జింకల రామచంద్రారెడ్డి సాయంత్రం ఊ ంజల్‌సేవ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సిద్దేశ్వరరెడ్డి, ఉత్సవ ఉభయదారులు, పరిసర గ్రామస్థులు పాల్గొన్నారు. టి.పుత్తూరు గ్రామంలో వెలసిన శ్రీకోదండరాముల వారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి రథోత్సవం అత్యంత ఘనంగా జరుగనుంది.

## గణనాధుని దర్శించుకున్న సంగీత దర్శకుడు శివమణి



**కాణిపాకం, జులై 11 ప్రభాతవార్త:** ప్రముఖ సినీ సంగీత దర్శకుడు, డ్రమ్స్ విద్వాంసుడు శివమణి శుక్రవారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వారి వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుండగాసినీనటుడుసంతోష్ శోభన్ కుటుంబసమేతంగా కాణిపాకం స్వామివారిని దర్శించుకున్నారు.

## నేడు రాష్ట్ర స్థాయి గ్రాప్లింగ్ చాంపియన్‌షిఫ్ పోటీలు

తిరుపతి క్రీడ, జులై 11 ప్రభాతవార్త : తిరుపతిలోని గిరిజన భవన్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రాప్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు 5వ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ గ్రాప్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏజి రేఖారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పోటీలు అండర్ 11, 13, 15, 17లలో బాలబాలికలు నిర్వహిస్తారన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని ఈనెల 26 నుంచి 29 వరకు బిలాస్ పూర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు పంపుతారన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిధులుగా ఒలంపిక్ ప్రెసిడెంట్ ఎంవి మణిక్యాలు, ఏపి క్రీడా భారతి, డిఎస్‌డిఓ శశిధర్, బిజేపి మాజీ ప్రెసిడెంట్ చంద్రప్ప, విశ్వం విద్యాసంస్థలు అధినేత ఎన్ విశ్వచందన్ రెడ్డి, విష్ణువర్ధన్, జయరామయ్య, ధనంజయ రెడ్డి, మురళికృష్ణలు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ పోటీలు ఉదయం 11 గంటల నుంచి ప్రారంభం అవుతాయని తెలిపారు.

## ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక దినోత్సవ

**తిరుపతి కలెక్టరేట్, జులై 11 ప్రభాతవార్త :** ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు తహ సున్నీసా భేగం ఆధ్వర్యంలో ఘనంగా ట్రస్ట్ వ్యవస్థాపక దినోత్సవ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డాక్టర్ వెంకటేశులు హాజరయ్యారు. పేద పిల్లలకు రూ.20వేలు విలువ జేసే నోట్ పుస్తకాలను ఉచితంగా డాక్టర్ వెంకటేశులు, ఆయన సతీమణి తహ సున్నీసా భేగం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్ భాష, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తుడా నిధులతో రోడ్లు అభివృద్ధి

-అధికారులతో సమీక్షా సమావేశంలో ఎంఎల్ఏ



**తొట్టంబేడు, జూలై 11 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డులోని ఆర్‌టిసి బస్టాండు ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉందని, దానిని తొట్టంబేడు వద్దకు మార్చుటకు, అలాగే ఆసుపత్రి రోడ్డును తుడా నిధులతో అభివృద్ధి చేయుటకు ప్రతిపాదన చేస్తున్నట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి తన అభిప్రాయం వ్యక్తం చేసారు. శుక్రవారం పంచాయతీరాజ్ అతిథి గృహంలో మున్సిపల్, ఇరిగేషన్, పోలీస్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి అభివృద్ధికి సంబంధించి తన అభిప్రాయాలను అధికారులకు వివరించారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోను నిర్వహణ దృష్ట్యా తొట్టంబేడు వద్దకు మార్చుటకు సూచించినట్లు వివరించారు. ఏరియా ఆసుపత్రి రోడ్డును తుడా నిధులతో ఆధునీకరించేందుకు ప్రతిపాదిస్తున్నట్లు వివరించారు. దక్షిణ కైలాస్ నగర్, కొండమిట్ట, రాజీవ్‌నగర్‌లో డ్రైనేజిలు వాటర్ పైప్ లైన్‌లను ఏర్పాటుకు ప్రత్యేక నిధులు సాధించనున్నట్లు వివరించారు. ఉపాధి హామీ పథకం కింద రూ.1.5కోట్లు నిధులుమంజూరు చేయనున్నట్లు వివరించారు. రాజీవ్‌నగర్ సమీపంలో నిర్మించిన సుమారు5వేల ఇళ్ళను వచ్చేనెల 15 నాటికి లబ్దిదారులకు అందించాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సంబంధిత హౌసింగ్ అధికారులకు ఆదేశించారు.

## నిరుపేదల బాధలు ఎరిగిన కూటమి నాయకుడు



**తొట్టంబేడు, జూలై 11 ప్రభాతవార్త :** నిరుపేదల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నారని తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్టత్తూరు దళిత వాడ, అరుంధతి వాడ, లక్ష్మీపురం, గణపలి కాలనీ గ్రామాల్లో ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలను నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ఏడాదిలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఈ గ్రామాల్లో చేపట్టిన ప్రగతిని వివరించారు. ముఖ్యంగా పేదలకు అందిస్తున్న తల్లికి వందనం, ఎన్‌టీఆర్ భరోసా, గ్యాస్‌సబ్సిడీ లకు సంబంధించి వివరించారు. దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కట్టుబడి ప్రత్యేక పథకాలు విద్యను అందించుటకు అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో రావిళ్ళ మునిరాజానాయుడు, జయచంద్ర నాయుడు, చంద్రారెడ్డి, భాస్కర్‌నాయుడు, ప్రతాప్‌రెడ్డి, వెంకటాచలం, మునిరత్నం, బాలాజి రెడ్డి, మునిరాజా, లెక్కల మురళినాయుడు, రామా నాయుడు, రాజేంద్ర, సుశేఖర్ ఖాదర్ భాస్కర్ కమల్‌కుమార్, ఎర్రయ్య, సునీల్, చలపతి, గున్నయ్య, పెంచులయ్య, చెంగమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వివాదాలు పడితే...కఠిన చర్యలు తప్పవు : సిఐ



**తొట్టంబేడు, జూలై 11 ప్రభాతవార్త :** క్షణికావేశాలతో వివాదాలకు పాల్పడితే, హద్దుమీరితే కఠిన చర్యలు తప్పవని సిఐ నాగార్జున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టూటౌన్ పోలీసు స్టేషన్‌లో కొందరు యువకులకు ఆయన క్లాస్ పీకారు. ధర్మరాజుల తిరునాళ్ళలో తలెత్తిన వివాదాలతో చోటు చేసుకున్న పరిణామాల నేపధ్యంలో జరిగిన గొడవకు సంబంధించి కేసులు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. దాంతో కొందరు యువకులకు చైతన్య పరచారు. క్షణికావేశాలతో తమ ఉనికిని చాటుకొనుటకు శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే తాటతీస్తామంటూ రౌడీ షీటర్లకు టూ టౌన్ సిఐ నాగార్జున్‌రెడ్డి హెచ్చరించారు. వివిఎంపల్లి, ఎంఎం వాడ, మంచినీళ్ళ గుంట ప్రాంతాలకు చెందిన పలువురు రౌడీ షీటర్లకు సమావేశం ఏర్పాటు చేసి వారిని చైతన్య పరచారు. కౌన్సిలింగ్ నిర్వహించారు.

## కళ్యాణీ డ్యామ్ సమీపంలో ధ్వంసమైన లారీ

చంద్రగిరి, జూలై 11 ప్రభాతవార్త:



అధిక వేగంతో వచ్చిన టమోట మినీ లారీ ఓ వ్యక్తి పట్ల మృత్యువై కబళించిన దుర్ఘటన ఆరేపల్లి రంగంపేట సమీపంలో శుక్రవారం చోటుచేసుకున్నది. వివరాల్లోకెళితే .. కాశిపెంట్ల హెరిటేజ్ ఫ్యాక్టరీలో పాలసేకరణ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న మహబూబ్ భాషా (58) తన విధులు ముగించుకుని తిరిగి సొంతూరు భాకరాపేట సమీపంలో దిండార్లపల్లి గ్రామానికి తిరిగి వెళుతున్నాడు. భాకరాపేట వైపు నుండి వస్తున్న టమోట మినీ లారీ అతివేగం కారణంగా వాహనాన్ని అదుపు చేయడంలో పట్టు కోల్పోయి ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న మహబూబ్ భాషాను ఢీకొట్టి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో మహబూబ్ భాషా అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**రామచంద్రాపురం, జూలై 11 ప్రభాతవార్త:** విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు అన్నారు. శుక్రవారం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్‌హిల్స్ ఫార్మశీ కళాశాలలో 4వ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెఎన్‌టియు ఆయిల్ టెక్నాలజికల్ ఫార్మస్యూటికల్ రీచర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.వి.సుబ్బారెడ్డితో కలసి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. అనంతరం గ్రాడ్యుయేట్ విద్యార్థులకు డిఫార్మశీ డిగ్రీ పట్టాలను పంపిణీ చేశారు. మైథిలీ లైఫ్ సైన్సెస్ ఎండి గోపినాథ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, పరీక్షల నిర్వహణాధికారి సతీష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సిపి లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి



**రామచంద్రాపురం, జూలై 11 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడుగా రేకలచేను గ్రామానికి పసపల సుధాకర్ రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు విడుదల చేసింది. శుక్రవారం రామచంద్రాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి తనను లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడుగా ఎంపికకు సహకరించిన మాజీ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి, విద్యార్థివిభాగంఅధ్యక్షుడుహర్షిత్‌రెడ్డికి, మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బెల్ట్ షాప్‌పై దాడి



**శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త :** పట్టణంలోని పాత సాయిరాం వీధిలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్న రాంబాబును అదుపుతో తీసుకున్నట్లు సిఐ డి.గోపి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో మద్యం, మత్తుపదార్దాలపై ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నట్లు సిఐ గోపి తెలిపారు. పట్టణంలోని దుకాణాల్లో పొగాకు నిషేధిత చట్టం కింద పరిశీలనలు జరిపామన్నారు. కాగా మార్కెట్‌కు సమీపంలో కూల్ డ్రింక్ షాపులో తెరచాటుగా మద్యం విక్రయిస్తుండగా అదుపులో తీసుకున్నా మన్నారు. ఆతని నుంచి26క్వార్టర్‌బాటిల్స్ నుస్వాధీనంచేసుకున్నట్లు సిఐ వివరించారు. కేసు నమోదు చేసినట్లు వివరించారు.

## వాసవి అమ్మవారికి శాకంబరి అలంకారం



**శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో అమ్మవారికి ఆషాఢ మాసం సందర్భంగా ప్రత్యేక అలంకారాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో శుక్రవారం బజారు వీధిలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి శాకాంబరి అలంకారాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘానికి చెందిన మహిళలే కాకుండా పట్టణానికి చెందినపలువు రు మహిళలు కూడా అమ్మవారిని దర్శించుకున్నారు.

## శివయ్యసేవలో కేంద్ర అటవీశాఖ మంత్రి



శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరా లయం శుక్రవారం కేంద్ర అటవీశాఖ, వాతావరణ పర్యవేక్షణ, నీటి వనరుల పరిరక్షణ, పార్లమెంట్ ఆఫైర్స్ స్కిల్ డెవలప్‌మెంట్‌లకు చెందిన మంత్రి కేడార్ కష్యప్ కుటుంబసభ్యులతో శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రోటోకాల్ ఏఇఓ మోహన్ పిఆర్‌ఓ రవి స్వాగతం పలికారు. కాగా చీఫ్ కార్యదర్శి గుజరాత్‌కు చెందిన పంకజ్ జోషి కుటుంబసభ్యులతో వాయులింగేశ్వరుని సన్నిధిలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక కార్యదర్శి నాగరాజు, ఇండియన్ బ్యాంక్ సిఇఓ బినోద్‌కుమార్ కుటుంబసభ్యులతో హాజరై మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించుకున్నారు. ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మోహన్ టిటిడి ధర్మకర్తల మండలి సభ్యులు బొగునూరిమహేంద్రరెడ్డి పూజలు జరుపుకున్నారు.

## వైసిపి రైతు విభాగం అధ్యక్షుడుగా గురుస్వామి

**రామచంద్రాపురం, జూలై 11 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడుగా సి.రామాపురంకు చెందిన గురుస్వామి రెడ్డిని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఆయన రామచంద్రాపురంలో విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి తనకు పదవి రావడానికి సహకరించిన మాజీ ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు హర్షిత్ రెడ్డికి, మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సుపరిపాలనలో తొలి అడుగు



**సత్యవేడు, జూలై 11 ప్రభాతవార్త:** సత్యవేడు పట్టణంలోని కుమ్మరిగుంట, పాపానాయుడు వీధి, దేవాంగపురం, అల్లాస్వామి వీధి తదితర ప్రాంతాల్లో టీడీపీ నాయకులు పలువురు శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు రోజులక్రితమే మండల పరిధిలోని వీఆర్ కండ్రిగ గ్రామంలో టీడీపీ పార్టీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మండల టీడీపీ నాయకులు మురళి(చికెన్ చిన్న) ఆధ్వర్యంలో దిలీప్, శంకరయ్య, దయ, మనీ, జగన్, జనార్ధన్, బాబి తదితరులు బృందం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు.

## గ్రావెల్ క్వారీ లారీలను అడ్డుకున్న ప్రజలు



**విజయపురం, జూలై 11 ప్రభాతవార్త:** మండలంలోని మహారాజపురంలో గ్రావెల్ క్వారీ లారీలను గ్రామస్తులు అడ్డుకున్నారు. సరైన బిల్లులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్నారని, రాత్రి సమయాల్లో కూడా ఇష్టానుసారంగా తరలిస్తున్నారని, రోడ్డుకు సమీపంలో నివాసం ఉన్న వారికి శబ్దాలతో నిద్ర బంగం కలుగుతు న్నదని వాపోతున్నారు. హైవే రోడ్డుకు నిర్మాణానికి అనుమతులు తీసుకుని తమిళనాడులో ప్రైవేటు వారితో వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. క్వారీ యజమానులను ప్రశ్నిస్తే మాపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బీసీ బాయ్స్ హాస్టల్‌కు భవనం ఏర్పాటు చేయాలి

**పుత్తూరు రూరల్, జూలై 11 ప్రభాతవార్త:** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం వద్ద పుత్తూరు బీసీ బాయ్స్ హాస్టల్‌కు సొంత భవనం కల్పించాలని ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుత్తూరు బీసీ బాయ్స్ హాస్టల్ 2010 సంవత్సరంలో ప్రారంభించారని ప్రారంభనాటి నుంచి నేటి వరకు ప్రభుత్వ భవనం లేక అద్దె భవనంలో అర కొరవస్థలతో 16 సంవత్సరాలుగా ప్రైవేటు బిల్డింగ్‌లో మార్చుకుంటూ వెళుతున్నారని అన్నారు. బీసీ బాయ్స్ మాస్టల్‌కుసొంత భవన సౌకర్యం కల్పించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్‌నాయకులు మహేష్, విద్యార్థులు దాము, ఉమేష్, వినయ్, మహేష్, బాలు, ఓబు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ధర్మరాజస్వామి తిరుణాలకు అంకురార్పణ



**పుత్తూరు రూరల్, జూలై 11 ప్రభాతవార్త:** పుత్తూరు పట్టణంలో వెలసిన శ్రీ ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజస్వామి తిరుణాళ్ల సందర్భంగా శుక్రవారం ఉదయం శుభల్నగమందు అంకురార్పణ(స్తంభప్రతిష్ట) కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముందుగా ఆలయంలోని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు చేశారు. ప్రతి ఏటా ఆనవాయితీగా స్తంభ ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు.

## స్క్రీన్ అకాడమీ ప్రారంభం

**తిరుపతి విద్య, జూలై 11 ప్రభాతవార్త :** భారతీయ సినిమాలో కొత్త ప్రతిభను ప్రోత్సహించటమే లక్ష్యంగా మార్గదర్శక లాభాపేక్షలేని స్క్రీన్ అకాడమీని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ స్క్రీన్ ప్రారంభించినట్లు లోధా ఫౌండేషన్ వ్యవస్థాపక పోసికుడు అభిషేక్ లోదా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేన్స్, ఆస్కార్ విజేతలు, గునీత్ మోంగా, పాయల్ కపాడియా రెసుల్ పూకుట్టి, ప్రముఖ స్క్రీన్ రైటర్ అంజుమ్ రాజబలి వంటి వారు మార్గదర్శకులుగా తమ సేవలను అందిస్తున్న ఈ అకాడమీ, భారతదేశంలోని అగ్రశ్రేణి చలనచిత్ర సంస్థలతో కలిసి పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ గోయోంకా తదితరులు పాల్గొన్నారు.

## బృందమ్మ జన్మదిన వేడుకల్లో...అన్నదానాలు

**శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త :**



శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ జన్మదిన వేడుకలను శుక్రవారం అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్ సారధ్యంలో నిర్వహించారు. కార్యదర్శి కాసరం రమేష్ సారధ్యంలో పెండ్లి మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బొజ్జల రిషితారెడ్డి ఢిల్లి బాబు, డివి నారాయణ, కాసరం రమేష్, కంఠా రమేష్, వాకచర్ల గుర్రప్పశెట్టి, కన్నలి ప్రతాప్‌రెడ్డి, పరచూరి వివేక్‌గౌడ్, కోరారాకేష్, శ్రీనివాసులురెడ్డి, కొట్టే అనిల్, ఆర్ముగం, మెుద్దు రాజేష్, లోకేష్, మహేష్ పట్టణ అధ్యక్షురాలు సుమతి, మాజీ కౌన్సిలర్ అనిత, మల్లీశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మన జీవితాలు మన చేతుల్లో లేదు : రేహాన్



**శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త :** మన జీవితాలు మన చేతుల్లో లేదని మనల్ని సృష్టించి నడుపుతున్న అల్లాహ్ దయ అని ఇహలోకంలో జీవితంలో శాశ్వతం కాదని మరణం తరువాత నిజమైన జీవితం ఉంటుందని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ అన్నారు. శుక్రవారం జామియా మస్‌జిద్‌లో ప్రత్యేక ప్రార్ధనల సందర్భంగా ఆయన దివ్యఖుర్‌లోని అంశాలను, మన మత గురువు మార్గదర్శకులు మహమ్మద్ ప్రవక్త సందేశాలను వివరించారు. ముఖ్యంగా సృష్టిలో అందరూ నిద్రిస్తున్నపుడు అర్ధరాత్రి తరువాత లేచి తహజూబ్ నమాజ్‌లో అల్లాహ్‌ను ఆరాధిస్తారో ప్రణమిల్లి వేడుకుంటారో వారి ప్రార్ధనలను అల్లాహ్ తప్పక ఆమోదిస్తారన్నారు.

## మంద కృష్ణ మాదిగకు శివయ్య ప్రసాదాలు



**శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త :** ఎంఆర్‌సిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను శ్రీకాళహస్తికి చెందిన పట్టణ అధ్యక్షుడు పాలూరి వెంకటముని శుక్రవారం ఆయన నివాసంలో కలసి శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలు అందించారు. అలాగే శ్రీకాళహస్తి అంటే గుర్తుకు వచ్చే కలంకారి కళాఖండం దుశ్శాలువతో పాటు కలంకారితో తయారు చేయబడిన ఆయన చిత్రపటాన్ని బహూకరించారు. మంద కృష్ణమాదిగ స్పందిస్తూ తప్పక శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి వస్తామని భరోసా ఇచ్చారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు : సుధీర్‌రెడ్డి



**శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రతి చదువుకున్న వారికి ఏదో ఉపాధి అవకాశం కల్పించుటకు ప్రణాళికలు రూపొందించుకొని అచరణకు కృషి చేస్తున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహిళా డిగ్రీకళాశాల ఆవరణలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సారధ్యంలో మెగా జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ జాబ్‌మేళాకు జిల్లా అధికారి ఆర్ లోకనాధం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిధిగా హాజరైన సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాల లక్ష్యంగా పరిశ్రమలను స్థాపించుటకు ప్రయత్నిస్తున్నారని అందులో భాగంగా శ్రీకాళహస్తి లో మేగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ జాబ్‌మేళాలో ఎంపికైన వారికి రూ.12 నుంచి 20వేల వరకు వేతనాలు అందుతాయన్నారు. మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.రాజశేఖర్ మాట్లాడుతూ చదువుకొని ఖాళీగా ఉన్నటువంటి వారికి ఫైనల్ ఇయర్ చదువుతున్న వారికి జాబ్ మేళాల నిర్వహణతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఆర్థికంగా సామాజిక పరంగా కుటుంబాలకు మద్దతుగా ఉంటారని వివరించారు.

## ముక్కులు మూసుకుంటున్న విద్యార్థులు

**శ్రీకాళహస్తి, జూలై 11 ప్రభాతవార్త :** మున్సిపాలిటి పారిశుద్ధ్యశాఖకు చెత్తలు పోయటానికి స్థలం కుదరంటం లేదు.



ఇళ్ళ ముందు వేస్తే నివాశస్తులు అభ్యంతరాలు చెబుతున్నారు. గతంలో వీధికొక చెత్త తొట్టి ఏర్పాటు చేసి వీధిలని చెత్తనంతా అందులో పోసి ట్రాక్టర్ ద్వారా శుభ్రం చేసే వారు. అయితే నేడు ఆ వ్యవస్థ లేదు. తడి, పొడి చెత్తల బక్కెట్లు మూల పడ్డాయి. పారిశుద్ధ్య కార్మికులు ఎక్కడ బడితే అక్కడ చెత్తలు కుప్పలుగా పోస్తున్నారు. ఈ నేపధ్యంలో హరహర బావి వద్ద ఉన్న మున్సిపల్ పాఠశాల ఎదురుగా అక్కడివీధిలోని చెత్తనంతా కార్మికులు తెచ్చి పోస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చెత్తలు పోయటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

# తిరుపతి డివిజన్

## పరమేశ్వరమంగళం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయండి



మంత్రికి ఎంపిటిసి వినతి

**పుత్తూరు, జూలై 11 ప్రభాతవార్త :** పుత్తూరు రూరల్ మండలం పరిధిలోని ఉత్తరపుకండ్రిగ, పరమేశ్వం మంగళం, కైలాసపురం ప్రాంతాల వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని పరమేశ్వరమంగళం ఎంపిటిసి నారా శ్రీజ బాలాజీనాయుడు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ఎం.రామ్‌ప్రసాద్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆయనను కలిశారు. నగరి నియోజకవర్గంలో జాతీయ రహదారి పనులు జరుగుతుండడం వల్ల పుత్తూరు మండలంలోని తన ఎంపిటిసి పరిధిలోని ఈ గ్రామాల ఓవర్ బ్రిడ్జి కింద ప్రజలకు అనుకూలంగా అండర్ పాస్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కొన్ని రెవెన్యూ శాఖ పరమైన సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మంత్రిని దుస్సాలువాతో సత్కరించారు. తన విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారని బాలాజీనాయుడు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ప్రవీణ్ నాయుడు, అశోక్ చౌదరి, జాకీర్ బాషా వున్నారు.

## ఆషాడమాసంలో...తాతయ్యగుంట గంగమ్మకు సారే



***తిరుపతి రవాణ, జూలై 11ప్రభాతవార్త:*** తిరుపతి తాతయ్యగుంటగంగమ్మకు ఆషాడమాసం శుక్రవారం రోజు రాయలసీమ రంగస్థలి కళాకారుడు కస్పా పద్మనాభం దంపతులు అమ్మవారికి సారే సమర్పించారు. పసుపు, కుంకుమా, గాజులు, పూలు, చీర సారేగా తీసుకువచ్చి గంగమ్మతల్లి దీవెనలు అందుకున్నారు. ఈ దంపతులకు రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులతో కలసి గంగమ్మను దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో సింగంశెట్టి సుబ్బరామయ్య, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కెఎన్ రాజా, అన్నారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, రాంప్రసాద్, కొట్టే సుబ్రమణ్యంరెడ్డి, పాపిరెడ్డి, కృష్ణయ్య, పొన్నాలజేజిరెడ్డి, నాగేశ్వరరావు, సాయిదత్త పాల్గొన్నారు.

## ఏమ్మా...కూటమి పాలన ఎలా ఉంది : ఎమ్మెల్యే



**తిరుపతిరూరల్, జూలై 11 ప్రభాతవార్త:** ఏమ్మా...కూటమి పాలనలో సంక్షేమ పథకాలు అందుతు న్నాయా! పాలనపై సంతృప్తి ఉందా! ఇంకా ఏమైన సమస్యలు ఉన్నాయా, అందరూ బాగుండారు కదా, అనే కుశల ప్రశ్నతో ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజలతో మమేకమయ్యారు. శుక్రవారం బిటిఆర్ కాలనీలో 7వ రోజు 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు జరిగిన, జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, ఈశ్వరయ్య, గోఫి తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదుల్లోనే దేశ భవిత : ఎంపిపి



**తిరుపతిరూరల్, జూలై 11 ప్రభాతవార్త:** తరగతి నాలుగు గోడల మధ్యనే దేశ భవిత ఆధారపడి ఉంటుందని తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు మూలం చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. వేదాంతపురంలో జరిగిని పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. విద్యార్థులు విద్యాతో పాటు క్రమశిక్షణ, దైవ భక్తిని అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకోంటారని, ఉపాధ్యాయుల నడవడిక ఆదర్శంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు చిన్న తనం నుంచే క్రమశిక్షణ, పెద్దల పట్ల మర్యాద, భక్తిభావం అలవరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేదాంతపురం గ్రామ సర్పంచ్ చెఱకుల జనార్ధన్‌యాదవ్, ఎంఇవోలు శంకరయ్య, రఫీ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి అలవాట్లు అలవర్చుకోవాలి

**తిరుపతిరూరల్, జూలై 10 ప్రభాతవార్త:**



విద్యార్థులు చిన్న తనం నుంచే విద్యతో పాటు ఉత్తమ లక్షణాలు అలవర్చుకోవాలని టిడిపి సీనియర్‌నేత దొడ్ల కరుణా కర్‌రెడ్డి సూచించారు. తిరుపతిరూరల్ తుమ్మలగుంట గ్రామ పంచాయతీలోని హై స్కూల్లో జరిగిన పేరెంట్స్, టీచింగ్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచే విద్యాప్రమాణాలతో పాటు దేశభక్తిని, స్వాతంత్రుల ప్రాణత్యాగాన్ని స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం. భారతి, ఉపాధ్యాయులు తులసీ రామిరెడ్డి, చెంచుశేఖర్, రామ్‌ప్రసాద్, ఉమాపతి, క్రిష్ణ, శీను తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంట మాదిగవాడలో చెత్త డంఫింగ్



**తిరుపతిరూరల్, జూలై 11 ప్రభాతవార్త:** తిరుపతిరూరల్ తుమ్మలగుంట మాదగవాడలో చెత్త డంప్ చేయడంతో దుర్వాసన వెదజల్లుతుందని... కాలనీ వాసులు దుర్వాసనను భరించలేక రోగాలు బారిన పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తను తొలగించాలని స్థానికులు పలుమార్లు పంచాయతీ అధికారి దృష్టికి తీసుకెళ్ళిన పట్టించుకోలేదని వాపోయారు. చెత్త డంప్‌కు నిప్పు అంటించడంతో వచ్చే పొగ కాలుష్యం వల్ల చిన్న పిల్లలు, వృద్దులు ఊపిరి పీల్చలేక, దగ్గు, ఆయాసంతో బాధపడుతున్నారని తెలిపారు. శ్వాసకోస వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించాలని కోరుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని కోరుతున్నారు.

## టాటా 4చక్రాల మినీట్రక్ ఎస్ ప్రో ఆవిష్కరణ

***తిరుపతి విద్య, జూలై 11 ప్రభాతవార్త :***

టాటా మోటార్స్ లో రూపొందించబడిన అత్యంత సరసమైన 4 చక్రాల మినీ-ట్రక్ ఏస్ ప్రోను ఆ సంస్థ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టాటా మోటార్స్ సరికొత్త టాటా ఏస్ ప్రోను ప్రారంభించడం ద్వారా కార్గో మొబిలిటీలో కొత్త మైలురాయిని సృష్టిస్తూ, చిన్న కార్గో మొబిలిటీలో పరివర్తన యుగానికి నాంది పలికిందన్నారు. కేవలం రూ.3.99 లక్షల సాటిలేని ప్రారంభ ధరతో, టాటా ఏస్ ప్రో భారతదేశంలో అత్యంత సరసమైన నాలుగు చక్రాల మినీ ట్రక్. ఇది అసాధారణ సామర్థం, సాటిలేని బహుముఖ ప్రజ్ఞ, ఉన్నతమైన విలువను అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ వాఘ్, బిజినెస్ హెడ్ పినాకి హల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లోకి టొయోటా సర్వీస్ క్యాంపెయిన్

**తిరుపతి విద్య, జూలై 11 ప్రభాతవార్త:** టొయోటా ఈ సీజన్‌లో తమ అద్భుతమైన టొయోటా సర్వీస్ క్యాంపెయిన్ను తీసుకురావటం ద్వారా మరింత విలువను పెంచుతుంది, అని సౌత్ రీజియన్, చీఫ్ రిప్రజెంటేటివ్ వైస్ ప్రెసిడెంట్ వైస్లెన్ సిగామణి అన్నారు. స్థానిక రేణిగుంట రోడ్డులో ఉన్న ఆ షోరూమ్‌లో మీడియాతో టొయోటా కిర్లోస్కర్ మోటర్‌లో, సౌకర్యవంతమైన యాజమాన్య అనుభవం పట్ల మా నిబద్ధత కస్టమర్ ఫస్ట్ విధానం ద్వారా మార్గనిర్దేశం చేయబడుతుంది అని తెలిపారు. దక్షిణ భారతదేశంలో ప్రత్యేకమైన టొయోటా సర్వీస్ క్యాంపెయిన్ను ప్రారంభించడం పట్ల మేము సంతోషంగా వుందన్నారు.

## జనాభా నియంత్రణతోనే రాష్ట్ర అభివృద్ధి



**సత్యవేడు, జూలై 11 ప్రభాతవార్త:** జనాభా నియంత్రణ లేకుంటే వనరుల కొరత తప్పదని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి క్రిస్టల్ దాస్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక జ్యోతిరావుపూలే బాలుర గురుకుల పాఠశాలలో జనాభా పెరుగుదల అనర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జ్యోతిరావు పూలే బాలుర గురుకుల ప్రధాన ఆచార్యులు సత్యనారాయణ, పీహెచ్‌సీ వైద్యాధికారి హర్షవర్ధన్, స్టాఫ్‌నర్సు భువనేశ్వరి, దాసుకుప్పం పీహెచ్‌సీ ఎంపీహెచ్‌ఈవో సుబ్రహ్మణ్యం, ఎంఎల్‌హెచ్‌పీ సౌమ్య, ఏఎన్‌ఎం రేణుక పాల్గొన్నారు.



## డ్రగ్స్ నివారణకు ఈగిల్ క్లబ్ ప్రారంభం

తిరుపతి, జూలై 11ప్రభాతవార్త: మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, జరిగే చెడుప్రభావాలను విద్యార్థి దశనుండే తెలియజేసి, యువతలో మార్పు తీసుకువచ్చేందుకు అలిపిరి పోలీసులు అవగాహన సదస్సు నిర్వహిం చారు. శుక్రవారం ఉదయం మంగళం అకార్డ్ పాఠశా లలో ఈగిల్‌క్లబ్ ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో నగర డిఎస్పీ భక్తవత్సలం ఆధ్వర్యంలో అలిపిరి సిఐ పిఎస్ రామ్‌కిశోర్, ఎస్ఐ లోకేశ్‌కుమార్ పాల్గొని విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, జాగ్రత్తలు గురించి తెలిపారు.


**CHANGE OF NAME**

● I,DURGASAMUDRAM HARPRASAD (Old Name) S/o DURGASAMUDRAM RAMAKRISHNAIAH, R/at.D.No: 3-14, Chuttu gunta Ramapuram, RC Puram(M), Tirupati Dt. A.P. I have changed my name to DURGASAMUDRAM HARIPRASAD. Henceforth, I will be known as DURGASAMUDRAM HARIPRASAD. (New Name).

# కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం



గూడూరు, జూలై 11 ప్రభాతవార్త: స్థానిక ఎస్కెఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జనాభా నాణ్యత ఆర్థిక అభివృద్ధి అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శివ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచ జనాభా 8.2 బిలియన్‌కు చేరుకుందని, ఇండియా జనాభా 146 కోట్లకి, ఆంధ్రప్రదేశ్ జనాభా 5 కోట్ల 34 లక్షల 48 వేలకు చేరుకుందన్నారు. అయితే జనాభా పెరుగుదల అభివృద్ధికి పర్యావరణ సమతుల్యానికి అనుకూలంగా ఉంటే ప్రపంచ మానవాళికి ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా కార్యక్రమ నిర్వాహకుడైన అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బి. కుమార్, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ గోవింద్ సురేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.విజయమహేష్ మాట్లాడుతూ జనాభా పెరుగుదల పైన కాకుండా జనాభా నాణ్యత పైన దృష్టి పెట్టాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టరు వై శ్రీనివాసులు, అధ్యాపకులు శ్రీధర్ శర్మ, కిరణ్మయి, డాక్టర్ శైలజ, డాక్టర్ యూస్రీ వాణి, కృపా కరుణ వాణి, భీమవరపు లక్ష్మి, రవి రాజు, హిమబిందు, గోపాల్, జనార్ధన్, శైలజ, శ్రీలత, ఉష, సుందరమ్మ తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఎల్ఓలకు శిక్షణా తరగతులు



కోట, జూలై 11 ప్రభాతవార్త:ఎంఆర్సి భవనంలో గురువారం బిఎల్ఓలకు తహశీల్దార్ కె.జయజయరావు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఓటరు నమోదు కార్యక్రమం పారదర్శకంగా ఉండాలని సూచించారు. ప్రతి బూత్ లెవల్ ఆఫీసర్ ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను స్పష్టంగా పరిశీలించాలన్నారు. 18 సంవత్సరాలు పైబడిన వారిని ఓటరుగా నమోదు చేయాలని, వలసలు వెళ్లిన వారు, మరణించిన వారి పేర్లు జాబితా నుంచి తొలగించాలని సూచించారు. నిబంధనలు పాటించాలని బిఎల్ఓలను కోరారు.

## 13న కోటలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

కోట, జులై 11 ప్రభాతవార్త : కోటలోని శ్రీ ప్రగతి విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూలు ప్రాంగణంలో ఈ నెల 13న ఉచిత నేత్ర వైద్యశిబిరం జరుగుతుందని నిర్వాహకులు పవన్‌కుమార్, కృష్ణారెడ్డి, మోహన్, పృధ్వీలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వారు కోగిలి జయరామిరెడ్డి సేవాసంస్థ ఆధ్వర్యంలో ఈ ఉచిత నేత్ర వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కంటి నిపుణులచే కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, కంటి శుక్లం సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ శిబిరానికి వచ్చేవారు ఆధార్‌కార్డు తీసుకుని రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9100166621 నంబరుకు సంప్రదించాలని కోరారు.

## స్విమ్స్‌చే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్



పెళ్లకూరు,జూలై 11 ప్రభాతవార్త : టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో శుక్రవారం పెళ్లకూరు మండల కేంద్రంలోని పిహెచ్ సి, చెంబేడులోని పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పెళ్లకూరు వైద్యాధికారులు డాక్టర్ సుజాత, డాక్టర్ జితేంద్ర, చెంబేడు వైద్యాధికారి డాక్టర్ చంద్రమోహన్, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, ఏఎన్ఎం నాగూరమ్మ, ఎంఎల్ హెచ్ పిలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు



బాలాయపల్లి, జూలై 11 ప్రభాతవార్త: మండల డిప్యూటీ ఎంపీడీవోగా టి రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. వెంకటాచలం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై డిప్యూటీ ఎంపీడీవోగా ఇక్కడకు బదిలీ అయ్యారు.

## పంచాయతీ కార్యదర్శులు కీలకం:ఎంపీపీ



వెంకటగిరి, జూలై 11 ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధికి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులదే కీలక పాత్ర అని ఎంపీపీ తంబిరెడ్డి తనుజరెడ్డి తెలిపారు. వెంకటగిరి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతి సూచికపై మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈవోపీఆర్డీ కెవి రమణయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో ఎన్ తేజ రామ్, చంద్రమోళి, నరసింహులు, మండల వ్యవసాయ శాఖ అధికారిని సుజాత, ఎంఈఓ బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వెంటే వైసీపీ : నేదురుమల్లి



వాకాడు, జూలై 11 ప్రభాతవార్త : టీడీపీ ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు పెట్టిన వైసీపీ నాయకత్వం ప్రజలు పక్షాన వెంటే పోరాడుతుందని వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నేదురుమల్లి నివాసంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాలాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని సంస్కృతిని నెల్లూరు జిల్లాలో కూటమి ప్రభుత్వం కొత్తగా విషమ సంస్కృతిని తీసుకొచ్చి దాడి చేసిన వారిపై ఇప్పటి వరకు కేసులు నమోదు చేయకపోవడం ఏమిటి అని విమర్శలు చేసారు. ఈ సమావేశంలో సర్పంచ్ సిద్ధారెడ్డి మధుసూదన్‌రెడ్డి, వాకాడు ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ రామకృష్ణ,నాగూర్ రెడ్డి, నేదురుమల్లి హిమ కుమార్‌రెడ్డి, గూడూరు సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి, శ్రీహరి రెడ్డి,నాయకులు తదితరులు వున్నారు.

## నవధాన్యాలతో సాగు భూములుకు సారవంతం



వాకాడు, జూలై 11 ప్రభాతవార్త: ప్రకృతి వ్యవసాయం ద్వారా నవధాన్యాలు, ఇతర పప్పు దినుసులతో సాగు చేస్తే భూములు సారవంతం కావడంతో పాటు, అధిగ దిగుబడులు పొందే అవకాశం ఉందని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ షణ్ముఖం తెలిపారు. శుక్రవారం వాకాడులో నమూనాలను సేకరించారు. 1వ సచివాలయంలోని నవధాన్యాల కిట్లు తయారీపై అవగాహన కల్పించారు. నవధాన్యాలు 200 మంది రైతులకు అందిస్తున్నామని ఏవో దీప తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అడిషనల్ డీపీఎఫ్ పట్టాభి రెడ్డి, ఎన్ఎఫ్ఏ నేలమ్మ, ఎంటీ,ఎల్‌వన్, ఎల్టు రాంబాబు తదితరులు హాజరైనారు. ప్రకృతి వ్యవసాయ అడిషనల్ డీపీఎఫ్ పట్టాభిరెడ్డి, విపఏ లు, ఎన్ఎఫ్ ఏ నేలమ్మ, ఎంటీ బాబాసాహెబ్, సత్యనారాయణ, ఐసిఆర్ పి సమీరా, గంగా వేణు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సత్వరం 15వ ఆర్థిక సంఘ నిధులు ఖర్చు : కలెక్టర్ ఆదేశం



చిత్తూరు, జులై 11 ప్రభాతవార్త: జిల్లా పరిషత్, 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా మంజూరైన పనులను సత్వరం ప్రారంభించి త్వరితంగా పూర్తి చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శుక్రవారం కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లు, పంచాయతీ సెక్రటరీలతో 15వ ఆర్థిక సంఘ నిధుల ద్వారా చేపట్టిన పనుల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 31 మండలాల పరిధిలో జిల్లా పరిషత్, 15వ ఆర్థిక సంఘ నిధుల నుండి మంచినీరు, సిమెంటు రోడ్లు, మురికికాలువలు తదితర పనులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే పురోగతిలో వున్న పనులను త్వరితంగా పూర్తి చేయాలని, అలాగే ఇంకా ప్రారంభించని పనులు వుంటే సత్వరం ప్రారంభించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే నిధులు మంజూరై ఇంకను పనులు ప్రారంభించకుండా వుంటే అలాంటి పనులను గుర్తించి సత్వరం రద్దు చేయాలన్నారు. పూర్తయిన పనులకు సంబంధించి బిల్లులను వెంటనే అప్‌లోడ్ చేయాలని, మండలాల్లో ప్రజాప్రతినిధుల సూచనల మేరకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులను సత్వరం ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. అలాగే మంచినీరు, మురికి కాలువల నిర్మాణాలకు సంబంధించి రూ.15 లక్షలలోపు పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని, గ్రామ పంచాయతీల్లో గ్రామ సభల ద్వారా గుర్తించి ఆమోగించి పంపిన ప్రతిపాదనలకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పనుల పురోగతిని జడ్పీ సిఇఒ, జిల్లా పంచాయతీ అధికారి సమన్వయం చేసుకుని పనులను పూర్తి చేసేలా చర్యలఉ తీసుకోవాలన్నారు. అలాగే ప్రణాళిక బద్దంగా ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రం చేయాలని, పంపుసెట్లు, బోర్‌వెల్స్ దగ్గర బహిరంగ మలమూత్ర విసర్జన జరుగకుండా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జడ్పీ సిఇఒ రవికుమార్ నాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ విజయకుమార్, పంచాయతీరాజ్ ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతుల్ని ఆదుకుంటోంది సిఎం చంద్రబాబే

**- ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం**



కుప్పం, జూలై 11 ప్రభాతవార్త : మార్కెట్లో సరైన ధరలు లేక ఆందోళనలో ఉన్న మామిడి రైతులను ఆదుకుంటోంది సిఎం చంద్రబాబు నాయుడేనని ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శుక్రవారం కుప్పం మండల కార్యాలయంలో ప్రభుత్వం మామిడి రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకంపై జిల్లా ఉద్యానవన అధికారి మధు సూధన్‌రెడ్డితో కలసి ఆయన సమీక్ష జరిపారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తోతాపురి రకం మామిడి ధరలు తక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం కిలోకు రూ. 4ల వంతున ప్రోత్సాహకంగా అందిస్తోందన్నారు. పల్ప్ పరిశ్రమలు, ర్యాంపులు, మండీలవారు 8రూ.లకు కొనుగోలు చేస్తున్నారన్నారు. కిలోకు 12రూ.ల ధర లభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. సమావేశంలో కుప్పం ఉద్యానవన శాఖ ఎడి పల్లవి, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, ఉద్యానవన, వ్యవసాయ అధికారులు డింపుప్రియశ్రీ, వింధ్య, రాజ్యలక్ష్మి, నాలుగు మండలాల అధికారులు పాల్గొన్నారు.

## ఆడి కృత్తిక గోడ పత్రికల ఆవిష్కరణ



శ్రీకాళహస్తిరూరల్,జూలై 11 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించబడుతున్న విజ్ఞాన గిరిపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయంలో ఆడికృత్తిక మహోత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను శుక్రవారం మండలంలోని ఊరందూరు గ్రామంలో శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. వేదపండితుడు అర్ధగిరి స్వామి వేద మంత్రాలను పఠిస్తుండగా ఎంఎల్‌పిచే ఆడికృత్తిక మహోత్సవాలు గోడపత్రికలను డెప్యూటి ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి ఆవిష్కరింప జేసారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం ప్రత్యేకంగా నిర్వహించబడుతుందన్నారు. ఒక్క శివరాత్రి తప్ప ఆడికృత్తిక, ధర్మరాజుల స్వామి ఉత్సవాలు, నవరాత్రి మహోత్సవాలు అన్ని బయట ఉన్న ఆలయాల్లో జరుగుతుందని ఇక్కడ విశేష సంఖ్యలో భక్తులు హాజరౌతారని వివరించారు, ఉత్సవాలను కన్నుల పండువగా నిర్వహించటమే కాకుండా శాంతి భద్రతలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చిన ప్రతి భక్తుడు సుదర్శనం చేసుకునేటట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఎఇఒ మోహన్, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య,హరియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు సాధికారత కల్పించడమే ఉద్దేశ్యం..!




చంద్రగిరి, జూలై 11 ప్రభాతవార్త: యువతకు సాధికారత కల్పించడమే 2025 ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని మండల హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ అన్నారు. స్థానిక ప్రభుత్వ గ్రామీణ ఆరోగ్య శిక్షణ కేంద్రంలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సం ఘన ంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానాటికీ పెరుగుతున్న జనాభా నేపథ్యంలో న్యాయమైన, ఆశాజనకమైన ప్రపంచంలో వారు కోరుకునే కుటుంబాలను సృష్టించడానికి అనువైన వాతావరణాన్ని కల్పించడమే 2025 ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదర్, డాక్టర్ మధుసూదన్‌రావు, డాక్టర్ సౌమ్యప్రియ, డాక్టర్ రేవతి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ టాటాబాయి, నర్సింగ్ ట్యూటర్ వాసంతి, సూపర్‌వైజర్లు ప్రమీల, నారాయణ రాజు, తులసీరామ్, ఆరోగ్య కార్యకర్తలు సుబ్బలక్ష్మమ్మ, గిరిజ, శశిరేఖ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## టిడిపి భద్రతపై సాంకేతిక పరిజ్ఞానం ఏర్పాటు అవశ్యం

**-టిటిడి ఈఓ సమీక్ష**



తిరుమల,జూలై 11ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలకు వస్తున్న భక్తుల భద్రతతోబాటు శ్రీవారి ఆలయ రక్షణకు సంబంధించి పూర్తి స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవాలని టిటిడి ఈఓ జె.శ్యామలరావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ,సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ భద్రత అధికారులతో కలసి సమావేశం నిర్వహించారు.

## ఎన్డీఏ ప్రభుత్వంలో ప్రజలే పాలకులు : బొజ్జల



రేణిగుంట జూలై 11 ప్రభాతవార్త : ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రజలే పాలకులని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. రేణిగుంట పట్టణం జ్యోతి నగర్ నందు శుక్రవారం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అడుగడుగునా ఆయనకు జ్యోతి నగర్ టిడిపి యూనిట్ ఇంచార్జ్ బాబు, మహిళా అధ్యక్షురాలు మేరీ, బూత్ ఇన్చార్జ్ చైతన్య, అరుణ్ తదితరుల ఆధ్వర్యంలో ప్రజలు బ్రహ్మరథం పడుతూ మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రజలకు మంచి పాలన అందిస్తున్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో ప్రభురావు, రేణిగుంట కార్యదర్శి మాధవి, రేణిగుంట మండల టిడిపి అధ్యక్షులు ముని చంద్రారెడ్డి,రేణిగుంట పట్టణ టిడిపి అధ్యక్షుడు మహబూబ్ బాషా, రేణిగుంట టిడిపి క్లస్టర్ ఇంచార్జి పుష్పనాదం, మాజీ టిడిపి ఎస్సీ సెల్ కన్వీనర్ నెల్లూరు సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ యువనేత వార్డు మెంబర్ ఎంజి రెడ్డి, పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

## అమ్మవారికి అక్కగార్ల కాలనీ వాసుల పొంగళ్ళు



చంద్రగిరి, జూలై 11 ప్రభాతవార్త: చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారికి చంద్రగిరి అక్కగార్ల కాలనీ ప్రజలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం పొంగళ్ళు పెట్టుకుని నైవేద్యం సమర్పించారు. ఆలయ ఆవరణలో పొంగళ్ళను వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మ్రొక్కులు తీర్చుకున్నారు. అనంతరం కుటుంబ సమేతంగా అందరూ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బుల్లెట్ చంద్రమౌళిరెడ్డి, ఉపసర్పంచ్ నగరి చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి నాయకుడు గురుమూర్తి రెడ్డి, కాలనీకి చెందిన అంజి రెడ్డి, కేశవులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కుమార్‌కు శివయ్య ప్రసాదాలు



శ్రీకాళహస్తిరూరల్,జూలై 11 ప్రభాతవార్త : తిరుమలేశుని దర్శనానికి విచ్చేసిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్‌కు శుక్రవారం శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలను అందించారు. సంజయ్‌కుమార్ జన్మదిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన పేర శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో పూజలు జరిపిన ప్రసాదాలను అందించారు.ఈ మేరకు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ సారథ్యంలో శివయ్య ప్రసాదాలను అందించారు.ఆయనతో పాటు అనుచరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## విద్యా సామాగ్రి పంపిణీ



చిల్లకూరు, జూలై 11 ప్రభాతవార్త: చిల్లకూరులోని జడ్పీ హైస్కూల్ నందు పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం విద్యా సామాగ్రి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి దాతలుగా కె.రాఘవరెడ్డి, డి.విజయ భాస్కర్‌రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ప్రెసిడెంట్ విజయభాస్కర్‌రెడ్డి, సెక్రటరీ రాఘవ రెడ్డి, రోటరీ సభ్యులు వాసు గౌడ్, పీఎం రావు,ఎల్లసిరి గోపాల్ రెడ్డి, ధనుంజయరెడ్డి, సిద్ధారెడ్డి, గిరిబాబు స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 74వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గూడూరు, జూలై 11 ప్రభాతవార్త: పట్టణంలో ఆర్టీసీ డిపో గ్యారేజీలో ఆదివారం ఎంప్లాయీస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవాన్ని యూనియన్ నేతలు, కార్మికులు ఘనంగా నిర్వహించారు. ముందుగా డిపో గ్యారేజీ ఎదుట ఎంప్లాయీస్ యూనియన్ కార్మికులు జెండాలను చేతబట్టి ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈయూ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ ఎంప్లాయీస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవాన్ని కార్మికుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు నారాయణ, చెంగయ్య, వి.ఎస్.రాజు, శివా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐను కలిసిన టిడిపి నాయకులు



ఓజిలి, జూలై 11 ప్రభాతవార్త: మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కుర్రా శ్రీకాంత్‌ను శుక్రవారం భట్లకనుపూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బచ్చల రవీందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు. అదే విధంగా ఓజిలి సగుటూరు గ్రామాలకు చెందిన అలిమిలి మల్లికార్జున్‌రెడ్డి వెంకటేశ్వర్లు నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.

## తెదేపా నాయకుడు హఠాన్మరణం!



పెళ్లకూరు,జూలై 11 ప్రభాతవార్త : మండలంలోని పన్నెపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కోవూరు ఏడుకొండలు శుక్రవారం గుండెపోటుతో మరణించాడు. సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఏడుకొండలు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఏడుకొండలు పార్థివ దేహానికి నివాళులర్పించిన వారిలో సంచి కృష్ణయ్య బిజెపి నాయకులు ఎద్దుల నరేందర్ రెడ్డి కలిసేటి నరసింహులు ఉన్నారు.

## అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం : ఎమ్మెల్యే

నాయుడుపేట, జూలై 11 ప్రభాతవార్త : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యమౌతుందని సూళ్ళూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. ఆమె గురువారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో బాగంగా నాయుడుపేట పట్టణంలోని భూపయ్య, బీడికాలని, లోతువాణిగుంట, ఏటిగట్టుకాలని, పొగోట్టాం తదితర కాలనీల్లో పర్యటించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామిలను కూటమి ప్రభుత్వం క్రమం తప్పకుండా నెరవేర్చుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆమె వెంట తెదేపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## గురుకులంలో విద్యార్థుల అవస్థలు



నాయుడుపేట, జూలై 11 ప్రభాతవార్త : నాయుడుపేట పట్టణంలోని శ్రీకాళహస్తీ రోడ్డు పక్కనే ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్న ధృడ సంకల్పంతో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయగా, అక్కడ పనిచేసే అధికారుల పర్యవేక్షణ లోపం నిర్లక్ష్యంగా కారణంగా గురుకులంలో చదువుతున్న విద్యార్థులకు సరైన వసతులు కల్పించకపోవడంతో, వారి బాధలు వర్ణాతీతంగా మారుతున్నాయి. గత ఏడాది మెనులో నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో విద్యార్థులకు కలుషిత ఆహారం తీసుకొని సుమారు వందమంది వరకు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.ఈ గురుకులంలో ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు సుమారు 700మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే గురుకులంలో భోజనశాల చిన్నదిగా ఉండటంతో విద్యార్థులు భోజన సమయంలో ఆరుబయట కుర్చోని భోజనం చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. మగురుదోడ్లు స్థానం చేసే గదులు సక్రమంగా లేకపోవడంతో అవస్థలు పడాల్సి వస్తుందన్నారు.

## జనాభా పెరుగుదలను అభివృద్ధికి వినియోగించవచ్చు

**-ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమౌళి**




పుత్తూరు, జూలై 11 ప్రభాతవార్త : జనాభా పెరుగుదలను ఒక సమస్యగా పరిగణించకూడదని పెరుగుతున్న జనాభాను మానవ వనరులుగా సద్వినియోగం చేసుకుంటే దేశాభివృద్ధికి ఉపయోగపడు తుందని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా జనాభాకు సంబంధించిన అంశాలపై అవగాహన కోసం ప్రతి ఏడాది జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కాలేజీలో శుక్రవారం ఎకనామిక్స్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జనాభా పెరుగుదల వల్ల పర్యావరణానికి హాని, నిరుద్యోగం, ఆరోగ్య సేవలు వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ప్రభుత్వాలు జనాభాను వినియోగించుకుని సమగ్ర అభివృద్ధి, సురక్షిత భవిష్యత్ కోసం జాగ్రత్తలు తీసుకుంటే జనాభా పెరుగుదల సమస్యగా మారదని తెలిపారు. భూమిపై పరిమితమైన సహజ వనరుల దృష్ట్యా జనాభాను నియంత్రించాల్సిన బాధ్యత అందరిపై వుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు టి.నరసింహులు, డాక్టర్ పి.వరలక్ష్మి, బాబూరావు, ఐక్యు ఎసి సమన్వయకర్త డాక్టర్ పి.సుజన, సావిత్రి, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సులు కలగాలి



తిరుమల,జూలై 11ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని వేడుకున్నట్లు రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ తెలిపారు. ఆమె శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నిండిన కొండ

**-రెండురోజులు సెలవులతో భారీగా భక్తులు**



తిరుమల,జూలై 11ప్రభాతవార్తప్రతినిధి: వరుస సెలవులు నేపథ్యంలో శుక్రవారం ఉదయానికే తిరుమల కొండ భక్తులతో నిండిపోయింది. రెండవ శని ఆదివారాలు వరుససెలవులు నేపథ్యంలో భక్తజన సంద్రంగా మారింది. ఏడుకొండల వెంకన్న దర్శనానికి భక్తులు భారీగా చేరారు. ఉదయానికి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని కంపార్టుమెంట్లు నిండి పోయాయి. సర్వదర్శనానికి 20గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఎనిమిది గంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. సాయంత్రం వరకు 45వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

## ఈ నెల 20న తిరుపతిలో ఓపెన్ చెస్ టోర్నమెంట్

**- పోస్టర్‌ను ఆవిష్కరించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**



తిరుపతి క్రీడ, జూలై 11 ప్రభాతవార్త : జులై 20 వ తేదీ ప్రపంచ చదరంగ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్వీ మెడికల్ కాలేజీ నందు తిరుపతి ఓపెన్ చెస్ టోర్నమెంట్ జరగనున్నది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం తుడా చైర్మన్, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాలర్స్ దివాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఓపెన్ చెస్ టోర్నమెంట్ నందు తిరుపతి జిల్లాకు చెందిన క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు, అన్ని వయసుల స్త్రీ, పురుషులు పాల్గొనవచ్చునని తెలియజేశారు. విద్యార్థులు ప్రతిరోజు చెస్ ఆడడం వలన తెలివితేటలు పెరగతాయని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో చర్చించి త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చెస్ పై శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా చెస్ అసోసియేషన్ ప్రతినిధులు, బాలాజి చౌదరి, శ్రీనివాస సూరి, వెంకట్,అనిల్ పాల్గొన్నారు.